RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 సంచిక : 302 | మంగళవారం 03 - 06 - 2025 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు : 08 | వెల : 2 రూ/-

## విజన్ డాక్యుమెంట్

# తెలంగాణకు భగవద్గీత

- సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రూపొందించిన తెలంగాణ రైజింగ్ -2047
- రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకల్లో అమరవీరులకునివాళులు
- స్వరాష్ట్ర సాధన పోరాటంలో అసువులు బాసిన అమర వీరులందరికీ నివాళులు
- ప్రతి జిల్లాలో రెండు మెగావాట్ల సామర్థ్యం గల మొత్తం 64 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ప్లాంట్లు త్వరలోనే అందుబాటులోకి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



ఖమ్మం : సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రూపొందించిన తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్ తెలంగాణకు ఒక భగవద్గీత అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఇది తెలంగాణ రూపురేఖలను మార్చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకల్లో భాగంగా ఖమ్మం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో అమరవీరులకు భట్టి విక్రమార్క నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. స్వరాష్ట్ర సాధన పోరాటంలో అసువులు బాసిన అమర వీరులందరికీ నివాళులు అర్పిస్తున్నట్లు చెప్పారు.

గత పాలనలో తీవ్ర అన్యాయం

గత పదేళ్ల బీఆర్ఎస్ (బీఆర్ఎస్) పాలనలో రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని భట్టి - మిగతా 2 లో

## న్యూయార్క్, టోక్యోతో

# పోటీ పడేలా ఫ్యూచర్ సిటీ

- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యం
- ఆడబిడ్డలకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తున్నామని స్పష్టం
- మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం
- పాఠశాలల్లో మౌళిక సదుపాయాలను కల్పించే కీలక బాధ్యతలు అమ్మ ఆదర్శ కమిటీలకు
- కట్టుబానిసత్వాన్ని, వెట్టిచాకిరిని తెలంగాణ సమాజం సహించదు
- గత పదేళ్లలో నిర్వీర్యమైన వ్యవస్థలను ఒక్కొక్కటిగా చక్కదిద్దుతున్నాం
- స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు క్యూ ఆర్ కోడ్‌తో కూడిన ప్రత్యేక కార్డులు
- ఉస్మానియా ఆస్పత్రికి పూర్వ వైభవం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి





**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. వేడుకల కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భంగా ప్రజలకు మఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రావతరణ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. ఇవాళ (జూన్2)న పరేడ్ గ్రౌండ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఆవిర్భావ వేడుకల్లో ముఖ్యఅతిథిగా జపాన్‌లోని కితాక్యూషూ సిటీ మేయర్ - మిగతా 2 లో

# ఇంకా ప్రజల వద్ద రూ.6,181 కోట్ల రూ.2వేల నోట్లు

- 2000 రూపాయల నోట్లపై ఆర్‌బీఐ కీలక ప్రకటన
- రూ.2 వేల నోట్లు పూర్తిస్థాయిలో మాకు చేరలేదు
- 2023 మే 19 నాటికి చలామణిలో ఉన్న రూ.2000 నోట్లలో 98.26 శాతం తిరిగి వచ్చాయి
- రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా



రూ.2000 నోట్లపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కీలక ప్రకటన చేసింది. రూ.2 వేల నోట్లు పూర్తిస్థాయిలో మాకు చేరలేదని చెప్పింది. ప్రజల వద్ద ఇంకా రూ.6,181 కోట్ల విలువైన రూ.2000 నోట్లు ఉన్నాయని పేర్కొంది. 2023 మే 19 నాటికి చలామణిలో ఉన్న రూ.2000 నోట్లలో 98.26 శాతం తిరిగి వచ్చాయని ప్రకటించింది. రూ. 2000 నోట్లను ఎంపిక చేసిన పోస్టాఫీసుల్లో మార్చుకోవచ్చని అవకాశం కల్పించింది ఆర్‌బీఐ. రూ.2 వేల నోట్లను 2023 మే 19 న ఆర్‌బీఐ రద్దు చేసింది.2023 అక్టోబర్ - మిగతా 2 లో

## మిస్ వరల్డ్ విజేతలకు

# గవర్నర్ తేనీటి విందు



- మిస్ వరల్డ్ విజేతలకు రాజ్ భవన్‌లో తెలంగాణ గవర్నర్ విష్ణు దేవ్ శర్మ తేనీటి విందు
- ముఖ్య అతిధిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు హాజరు
- రాజ్ భవన్లో జరుగుతోన్న టీ పార్టీకి 72వ మిస్ వరల్డ్ విజేత ఓపల్ సుచాతా చుయాంగ్
- ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, డీజీపీ జితేందర్

# కోటి మొక్కలు

## నాటే బృహత్ కార్యక్రమం

- జూన్ 5న కోటి మొక్కలు నాటే కార్యక్రమం
- సీఎం చంద్రబాబు సమీక్ష
- కలెక్టర్లు, మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని పిలుపు
- ప్రస్తుతం 30.5 శాతంగా ఉన్న పచ్చదనాన్ని ఏటా 1.5 శాతం పెంచాలని లక్ష్యం
- 2047 నాటికి రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం సాధించాలని నిర్దేశం



రాష్ట్రంలో పచ్చదనాన్ని గణనీయంగా పెంచి, పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంకల్పించింది. ఇందులో భాగంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, జూన్ 5వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలు నాటే బృహత్ కార్యక్రమాన్ని చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్లు, మంత్రులు, శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు చురుగ్గా పాల్గొనాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. విద్యాసంస్థలు, వైద్యశాలలు, ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాలతో పాటు బస్ స్టేషన్లు, రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటి, వాటి సంరక్షణకు ట్రీ గార్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. "గత ఏడాది రాష్ట్రంలో పచ్చదనం 29 శాతం ఉండగా, - మిగతా 2 లో

# జగన్ రెడ్డికి ఓపెన్ ఛాలెంజ్



- జగన్ ఆరోపణలపై తీవ్రంగా స్పందించిన మంత్రి నారా లోకేశ్
- ఉర్సా కంపెనీకి చట్ట ప్రకారమే భూములు కేటాయించామని వెల్లడి
- ఆరోపణలు నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని లోకేశ్ సవాల్
- తప్పు అని తేలితే జగన్ యువతకు క్షమాపణ చెప్పాలని డిమాండ్
- ఈనో వాడండి... కాస్త రిలీఫ్ వస్తుంది అంటూ ఎద్దేవా

విశాఖలో ఉర్సా కంపెనీకి భూ కేటాయింపులపై వైసీపీ అధినేత జగన్ చేసిన ఆరోపణలపై రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో స్పందించారు. జగన్ రెడ్డి చేసిన ఆరోపణలు నిరూపిస్తే తాను మంత్రి పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నానని, ఒకవేళ ఆ ఆరోపణలు తప్పని తేలితే రాష్ట్ర యువతకు క్షమాపణ చెప్పాలని లోకేశ్ బహిరంగ సవాల్ విసిరారు. ఆరోపణలు చేయడం, ఆ తర్వాత వాటి నుంచి తప్పించుకోవడం జగన్ రెడ్డికి కొత్తేమీ కాదని ఆయన విమర్శించారు.ఈ మేరకు మంత్రి లోకేశ్ ఓ ప్రకటన చేశారు. "ఉర్సా కంపెనీకి - మిగతా 2 లో

# కొల్లేరు ప్రజల సమస్యకు మానవీయ కోణంలో పరిష్కారం



- కొల్లేరు అంశాలపై సీఎం చంద్రబాబు సమీక్ష
- పర్యావరణపరంగా కొల్లేరు కీలకమైన సరస్సు అని వెల్లడి
- అధికారులకు చంద్రబాబు కీలక ఆదేశాలు
- కాలుష్య ప్రక్రియకు అడ్డుకట్ట పడాలి

వర్యావరణవరంగా కీలకమైన కొల్లేరు సరస్సును పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఇదే సమయంలో ఆ ప్రాంతంలో ఉన్న ప్రజల సమస్యలను మానవీయ కోణంలో చూసి పరిష్కరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కొల్లేరుపై కోర్టు తీర్పులు, నిబంధనలు, కేంద్ర సంస్థల ఆదేశాలు, స్థానిక పరిస్థితులు, పర్యావరణ, కాంటూరు అంశాలపై సీఎం చంద్రబాబు సచివాలయంలో నేడు సమీక్షించారు. కొల్లేరు పరిధిలో మూడు లక్షల మంది ప్రజలు ఉన్నారు. కొల్లేరు కాంటూరు పరిధి అంశంలో చాలా కాలంగా వీరు సమస్యలు ఎదుర్కొంటున్నారు. వీరి సమస్య పరిష్కారం కోసం 2014 నుంచి 2019 మధ్య నాటి తెలుగుదేశం ప్రభుత్వం చాలా ప్రయత్నాలు చేసింది. ఇందులో భాగంగా 2018లో నేషనల్ వైల్డ్ లైఫ్ బోర్డు 20 వేల ఎకరాల జిరాయితీ, డీ పట్టా భూములను కొల్లేరు పరిధి నుంచి మినహాయించి కొత్త సరిహద్దులను నిర్ధారించాలని చెప్పింది. ఈ మేరకసెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి సిఫారసు కూడా చేసింది. మిగతా 2 లో

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY


## మొదటిపేజీ తరువాయి

## ఇంకా ప్రజల వద్ద రూ.6,181 కోట్ల రూ.2వేల నోట్లు



7వ తేదీ వరకు బ్యాంకులో మార్చుకోడానికి, డిపాజిట్ చేయడానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది. 2023 అక్టోబర్ 9 నుంచి ఆర్‌బీఐ ఇష్యూ కార్యాలయాల్లో రూ.2000 వేల నోట్లను మార్చుకోడానికి అవకాశం కల్పించింది. వీటిని వ్యక్తుల, సంస్థల పేరుతో నేరుగా ఖాతాల్లో డిపాజిట్ చేసుకోవడానికి అవకాశం ఇచ్చింది. ఆ తర్వాత ఇండియాలో ఉన్న పోస్టాఫీసుల నుంచి నోట్లను ఆర్‌బీఐకి పంపించే వారి ఖాతాల్లో నగదు క్రెడిట్ అయ్యే అవకాశం కల్పించింది.

# జగన్ రెడ్డికి ఓపెన్ ఛాలెంజ్

విశాఖపట్నంలో ఎకరం రూపాయికే భూములు కట్టబెట్టారంటూ మీరు (జగన్ రెడ్డి) తీవ్ర ఆరోపణలు చేశారు. నేను స్పష్టంగా మరోసారి చెబుతున్నా.. ఉర్సా కంపెనీకి విశాఖలోని ఐటీ పార్క్ హిల్ - 3 లో ఎకరం కోటి రూపాయల చొప్పున మూడున్నర ఎకరాలు కేటాయించాం. అలాగే, కాపులుప్పాడలో ఎకరా యాభై లక్షల రూపాయల చొప్పున 56.36 ఎకరాలు కేటాయించాం. కేవలం బురదజల్లి ప్యాలెస్‌లో దాక్కోవడం కాదు, మీరు చేసిన ఆరోపణలను నిరూపించండి. ఈ ఛాలెంజ్‌కు మీరు సిద్ధమా జగన్ రెడ్డి గారు?" అని ప్రశ్నించారు.గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రానికి ఒక్క కొత్త కంపెనీని కూడా తీసుకురాలేకపోయారని, పైగా ఉన్న కంపెనీలను ఇతర రాష్ట్రాలకు తరిమేశారని లోకేశ్ ఆరోపించారు. ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పెట్టుకొని తాము పనిచేస్తున్నామని తెలిపారు. పెద్ద ఎత్తున రాష్ట్రానికి పెట్టుబడులు రాబడుతున్నామని, నూతన కంపెనీలు రావడం, యువతకు ఉద్యోగ అవకాశాలు లభించడం చూసి జగన్ రెడ్డి తట్టుకోలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. "ఈనో వాడండి, కాస్త రిలీఫ్ వస్తుంది" అంటూ లోకేశ్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తమ ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తోందని, ఎవరైనా ఆధారాలతో వస్తే చర్చకు సిద్ధమని ఆయన పునరుద్ఘాటించారు.

## మిస్ వరల్డ్ విజేతలకు గవర్నర్ తేనీటి విందు




మిస్ వరల్డ్ విజేతలకు రాజ్ భవన్‌లో తెలంగాణ గవర్నర్ విష్ణు దేవ్ శర్మ తేనీటి విందు ఇస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. సీఎం రేవంత్‌తో పాటు.మిస్ వరల్డ్ విజేతలకు రాజ్ భవన్‌లో తెలంగాణ గవర్నర్ విష్ణు దేవ్ శర్మ తేనీటి విందు ఇస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. సీఎం రేవంత్‌తో పాటు పలువురు మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, డీజీపీ జితేందర్, పలువురు సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు.రాజ్ భవన్లో జరుగుతోన్న టీ పార్టీకి 72వ మిస్ వరల్డ్ విజేత థాయిలాండ్‌కు చెందిన ఓపల్ సుచాతా చుయాంగ్ శ్రీ తోపాటు ఆఫ్రికా కాంటినెంటల్ విజేత ఈథియోపియా హస్సెట్ దేరెజే, యూరప్ కాంటినెంటల్ మిస్ పోలాండ్ మజ క్లాజ్డా, అమెరికన్-కరీబియన్ కాంటినెంటల్ విజేత ఆరెల్ల జోఅచ్చిమ్‌లను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించబోతున్నారు.

## ఉద్యమ వీరులకు రూ.కోటి పురస్కారం స్వీకరించిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ



తెలంగాణ ఉద్యమం లో కీలక పాత్ర పోషించిన తొమ్మిది మందికి కోటి రూపాయల నగదు పురస్కారాన్ని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవసందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందచేశారు. తెలంగాణ ఉద్యమం లో ప్రజల గుండెల్లో నిలిచిన కవులు కళాకారులు సాహితీవేత్తలు తొమ్మిది మందికి కోటి రూపాయల నగదు పురస్కారం అందిస్తామని తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ రోజున ముఖ్యమంత్రి ప్రకటించారు. అప్పుడే పేర్లు ప్రకటించారు.వారందరికీ రాష్ట్ర అవతరణ వేడుకల సందర్భంగా పెరేడ్ గ్రౌండ్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారికి నగదు పురస్కారం అందించారు. ఎక్కా యాదగిరి రావు, అందెశ్రీ, సుద్దాల అశోక్ తేజ, జయరాజు, పాశం యాదగిరి నేరుగా కోటి నగదు చెక్ ను అందుకున్నారు. దివంగత గూడ అంజయ్య, గద్దర్ కుటుంబ సభ్యులు నగదు పురస్కారాన్ని అందుకున్నారు. ప్రజాకవి గోరటి వెంకన్న కార్యక్రమానికి హాజుర కాలేదు. కానీ ఆయన కుమార్తె ఆయన తరపున చెక్ అందుకున్నారు.ఇది ఇలా ఉంటే గోరటి వెంకన్న ప్రస్తుతం బీఆర్ఎస్ ఎమ్మెల్సీగా ఉన్నారు. పురస్కారం ప్రకటించినప్పుడు కేసీఆర్ అనుమతితో తీసుకుంటానని చెప్పారు. రూ.కోటి తీసుకోవద్దని చెప్పలేకపోయారు. ఆయననేరుగా తీసుకోకపోయినా కుమార్తెను పంపించారు. మరోవైపు తాను అవార్డును తిరస్కరించానని గతంలో నందిని సిధారెడ్డి చెప్పుకున్నారు. బీఆర్ఎస్ నేతలు అభినందించి వచ్చారు. కానీ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ మాత్రం తిరస్కరించలేదు.

# ఏపీలో కోటి మొక్కలు నాటే బృహత్ కార్యక్రమం

మొదటిపేజీ తరువాయి



ఈ ఏడాది అది 30.5 శాతానికి పెరిగింది. ఇది హర్షణీయం," అని ముఖ్యమంత్రి అన్నారు.రాష్ట్రంలో ఉద్యానవనాల సాగు, అటవీ ప్రాంత విస్తరణతో కలిపి 2033 నాటికి పచ్చదనాన్ని 37 శాతానికి, 2047 నాటికి 50 శాతానికి చేర్చడమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందించాలని చంద్రబాబు స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రతి ఏటా కనీసం 1.5 శాతం మేర పచ్చదనం పెరిగేలా చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. మొక్కలు నాటడమే కాకుండా, వాటిని సంరక్షించే బాధ్యత కూడా అందరూ తీసుకోవాలని, అప్పుడే రాష్ట్రం ఆహ్లాదకరంగా పచ్చదనంతో కళకళలాడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.సీఆర్డీఏ పరిధిలోని అటవీ ప్రాంతంతో సహా మొత్తం పచ్చదనంపై శాటిలైట్ల సహాయంతో స్పష్టమైన సమాచారం సేకరించాలని, నాటిన ప్రతీ మొక్కకూ జియో ట్యాగింగ్ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతాల్లో పచ్చదనం పెంపొందించేందుకు, అవసరమైతే సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద కార్పొరేట్ సంస్థల భాగస్వామ్యం తీసుకునేలా ఒక విధానాన్ని రూపొందించాలని సూచించారు. ముఖ్యంగా అమరావతి పరిధిలోని అన్ని రిజర్వ్ అటవీ ప్రాంతాలను జపాన్ మియావకీ పద్ధతిలో అభివృద్ధి చేసి, రాబోయే మూడేళ్లలో స్పష్టమైన ఫలితాలు కనిపించాలని చంద్రబాబు అధికారులకు తెలిపారు. ఈ చర్యల ద్వారా రాష్ట్రాన్ని హరిత ఆంధ్రప్రదేశ్‌గా మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు.

# కొల్లేరు ప్రజల సమస్యకు మానవీయ కోణంలో పరిష్కారం



మొదటిపేజీ తరువాయి

అయితే దీనిపై కొందరు అభ్యంతరాలు చెప్పడంతో రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాన్ని కోరింది. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారానికి ఎటువంటి ప్రయత్నమూ చేయలేదు. కొల్లేరు సమస్య పరిష్కారంపై పట్టుదలగా ఉన్న కూటమి ప్రభుత్వం దీనిపై దృష్టిపెట్టింది. ఇందులో భాగంగా సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ఆ ప్రాంతం ఎమ్మెల్యేలతో సమీక్ష చేశారు.

### కాలుష్య ప్రక్రియకు అడ్డుకట్ట పడాలి

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ...'కొల్లేరు కాలుష్య కాసారం కాకుండా చూడాలి. కొల్లేరులోకి వెళుతున్న డ్రైన్ వాటర్‌కు ట్రీట్మెంట్ జరగాలి. విచ్చల విడిగా డ్రైన్లు వదిలేసి కొల్లేరును కాలుష్యమయం చేసే ప్రక్రియకు బ్రేక్ పడాలి. డ్రైన్‌లో పూడికలు తొలగించాలి. నీరు సులువుగా వెళ్లే అవకాశం కల్పించాలి. కొల్లేరు నుంచి నీటిని సముద్రంలోకి తీసుకువెళ్లే ఉప్పుటేరు అక్రమణలను తొలగించాలి. ఉప్పుటేరు పూడిక తీసి, ఆక్రమణలు తొలగించి నీరు సముద్రంలోకి వెళ్లేలా చేయాలి. అవుట్ లెట్లు పూర్తిగా క్లియర్ చేయాలి. ఈ పనులకు అవసరమైన అంచనాలు రూపొందించి పనులు ప్రారంభించాలి" అని సీఎం చంద్రబాబు ఆదేశించారు.కొల్లేరు రైతుల సమస్యలపై మాట్లాడుతూ.... "కొల్లేరు పరిధిలో 20 వేల ఎకరాల జిరాయితీ, డీ పట్టా భూములు ఉన్నాయి. కాంటూరు సమస్య నేపథ్యంలో ముందుగా వీరికి న్యాయం జరిగేలా చూడాలి. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను సీఈసీని, సుప్రీంకోర్టు ముందు ఉంచి వారిని ఒప్పించాలి. పక్షులు, పర్యావరణంతో పాటు ప్రజలకు కూడా న్యాయం జరిగేలా కార్యాచరణ ప్రారంభించాలి" అని సీఎం చంద్రబాబు అన్నారు.ఈ సమీక్షకు చీఫ్ సెక్రటరీ విజయానంద్‌తో పాటు అధికారులు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, ధర్మరాజు, చింతమనేని ప్రభాకర్ హాజరయ్యారు.

# విజన్ డాక్యుమెంట్ తెలంగాణకు భగవద్గీత

మొదటిపేజీ తరువాయి



అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన భూభారతితో అనేక మంది రైతులు తమ భూములు కోల్పోయారని విమర్శించారు. భూభారతి చట్టాన్ని తీసుకువచ్చి రైతుసమస్యలకు చెక్ పెట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న నిరంతర అభివృద్ధి మూలంగా రాష్ట్రంలో గరిష్ట విద్యుత్తు డిమాండ్ ఏర్పడి ఈ ఏడాది కొత్త రికార్డులు సృష్టించిందని 2024 లో గరిష్ట విద్యుత్ డిమాండ్ 16, 877 మెగావాట్లు కాగా ఏడాది గరిష్ట వీటితో డిమాండ్ 17,162 మెగావాట్లకు చేరిందని చెప్పారు. 2030 నాటికి గరిష్ట విద్యుత్తు డిమాండ్ 24,215 మెగావాట్లకు చేరుతుందని అంచనా వేసుకున్నామని ఈ డిమాండ్ అందుకోవడానికి ఐదేళ్ల విద్యుత్ కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు దీనికి అనుగుణంగానే నూతన సబ్ స్టేషన్లు లైన్లు వంటివి ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025న రూపొందించామన్నారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా 1000 మెగావాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ పవర్ ప్లాంట్ ను స్వయం సహాయక బృందాలచే ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. మొదటి విడతగా పైలెట్ ప్రాజెక్టుగా ప్రతి జిల్లాలో రెండు మెగావాట్ల సామర్థ్యం గల మొత్తం 64 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ప్లాంట్లు త్వరలోనే అందుబాటులోకి రానున్నాయి. ఇందిరా సౌర గిరిజల వికాసంలో భాగంగా ఏడాది పదివేల మంది రైతులకు చెందిన భూముల్లో సోలార్ ప్లేట్లు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలంలో 42 వేల వ్యవసాయ కనెక్షన్లకు సోలార్ ప్లాంట్లు అమర్చనున్నామని తెలిపారు. ఖమ్మం నగరం చుట్టూ జాతీయ రహదారులు రానున్నాయి. ఇంద్రుడు నిర్మాణానికి చర్యలు చేపట్టారు. ఖమ్మం జిల్లాలో రిపోర్టు టూరిజం అభివృద్ధికి చర్యలు చేపట్టినట్టు చెప్పారు.

## న్యూయార్క్, టోక్యోతో పోటీ పడేలా ఫ్యూచర్ సిటీ

మొదటిపేజీ తరువాయి

టేకుచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. దశాబ్దాల పోరాటంతో తెలంగాణను సాధించుకున్నామని ఉద్ఘాటించారు.సకల జనుల ఆకాంక్షలు నెరవేరిన రోజు అని మఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దటమే తమ ప్రభుత్వం లక్ష్యమని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్రాన్ని పునర్నిర్మించే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. రాష్ట్రం వచ్చి పదేళ్లయినా ఆకాంక్షలు నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి.. ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని మఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.తాము అధికారం చేపట్టే నాటికి వ్యవస్థలు అస్తవ్యస్తంగా ఉన్నాయని మఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. ఆడబిడ్డలకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తున్నామని స్పష్టం చేశారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని గుర్తుచేశారు. ధాన్య ఉత్పత్తిలో తెలంగాణ నెంబర్ వన్‌గా ఉందని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వంలో రైతులకు ఉపయోగపడేలా భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని చెప్పారు. ధరణి కొందరికి చుట్టమైతే.. భూభారతి ప్రజలకు రక్షణ చట్టమని మఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగం యథావిధిగా :** నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం.. విద్యార్థులు-యువకులు, ఉద్యోగులు-మహిళలు, మేధావులు, కవులు - కళాకారులు, సకలజనులు ఉద్యమించి ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చుకున్న రోజు... ఇది మనందరం గర్వించదగిన రోజు. ఈ సందర్భంగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నా... ఈ రోజు రాష్ట్ర ప్రజల కలను నిజం చేసిన శ్రీమతి సోనియా గాంధీగారికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ తెలంగాణ అమర వీరులకు ఘన నివాళులు అర్పిస్తున్నా..స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం దశాబ్దాలుగా పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నం. రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడిచినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. అందుకే పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారు. డిసెంబర్ 7, 2023న మేం బాధ్యతలు స్వీకరించిన క్షణం నుంచి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రయత్నం మొదలు పెట్టాం. మేం బాధ్యతలు చేపట్టే నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమైంది. వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి. జరిగిన తప్పిదాలను సరిదిద్ది రాష్ట్రాన్ని గాడిన పెట్టాల్సిన బాధ్యత మాపై ఉంది. ఇది నల్లేరుపై నడక కాదని మాకు తెలుసు. అయినా ప్రజల ఆకాంక్షలనే ప్రజా ప్రభుత్వ ఎజెండాగా తెలంగాణ పునర్నిర్మాణం దిశగా ప్రయత్నిస్తూ ముందుకు కదిలాం.

**అమ్మ ఆదర్శ కమిటీలకు కీలక బాధ్యతలు :** పాఠశాలల్లో మౌళిక సదుపాయాలను కల్పించే పనులను అమ్మ ఆదర్శ కమిటీలకు అప్పగించాం. దేశంలో అదానీ, అంబానీలతో పోటీ పడేలా మహిళా స్వయం సహాయక సంఘాలతో సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయించాం. పెట్రోల్ బంకులు, పాఠశాలల నిర్వహణ, యూనిఫాంల కుట్టుపనితో పాటు మహిళా శక్తి క్యాంటీన్లను నిర్వహించేలా మహిళలను ప్రోత్సహిస్తున్నాం. తాము తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించేందుకు అంతర్జాతీయ మార్కెట్‌లో మహిళా సంఘాలు పోటీ పడేలా హైటెక్ సిటీ పక్కన శిల్పారామంలో 100 ఇందిరా మహిళా శక్తి స్టాళ్లను ఏర్పాటు చేశాం. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడమే కాదు, ఆ బస్సులకు వారిని యజమానులుగా మార్చే కార్యక్రమాలను చేపట్టాం. మహిళా సంఘాల ద్వారా 600 బస్సులు కొనుగోలు చేయించి.. ఆర్టీసీకి అద్దెకు ఇచ్చే ఆలోచన చేశాం. ఇప్పటికే 150 బస్సులను వారికి అందజేసి రాష్ట్ర ఆర్థిక నిర్మాణంలో మహిళలను భాగస్వాములను చేస్తున్నాం. మహాలక్ష్మి పథకం ద్వారా రూ.500లకే వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్నాం.

**వెట్టిచాకిరీని తెలంగాణ సమాజం సహించదు :** కట్టుబానిసత్వాన్ని, వెట్టిచాకిరీని తెలంగాణ సమాజం సహించదు. అందుకే ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆలోచనలే మా ఆచరణగా ముందుకు వెళ్తున్నాం. గత పదేళ్లలో నిర్వీర్యమైన వ్యవస్థలను ఒక్కొక్కటిగా చక్కదిద్దుతున్నాం. నిర్లక్ష్యానికి గురైన యూనివర్శిటీలకు వీసీలను నియమించాం. తెలంగాణ పబ్లిక్ సర్విస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నాం. విద్యా కమిషన్, వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేసుకున్నాం. సమాచార కమిషనర్లను, లోకాయుక్త, %ఎ=జ% సభ్యులను నియమించుకుని, వ్యవస్థలు స్వతంత్రంగా పనిచేసేలా చర్యలు తీసుకున్నాం. తెలంగాణ సమాజానికి పునాది మహిళలే. అందుకే కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలనే ఉక్కు సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇందిరా మహిళా శక్తి మిషన్ పాలసీని ఆవిష్కరించుకున్నాం. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో తొలి ఏడాదిలోనే రూ.21వేల కోట్లు సున్నా వడ్డీ రుణాలను పంపిణీ చేశాం.

**ప్రత్యేక కార్డులు ..**

రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు క్యూ ఆర్ కోడ్‌తో కూడిన ప్రత్యేక కార్డులు అందజేయాలని నిర్ణయించాం. వారికి ప్రతీ సంవత్సరం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్ వివరాలతో పాటు పూర్తి వివరాలను ఆ కార్డులో పొందుపరుస్తాం. రాష్ట్రంలో మహిళలు మహాలక్ష్మిలా మారి సగర్వంగా నిలబడాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రానికి రైతే వెన్నెముక. అందుకే రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది. ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేశాం. కేవలం ఎనిమిది నెలల్లో 25లక్షల, 35వేల,964 మంది రైతులకు రూ.20,617 కోట్లు రుణమాఫీ చేసి అన్నదాతల రుణం తీర్చుకున్నాం. రూ.15,333 కోట్లతో రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. రైతు భరోసా పథకం కింద రైతులకు పెట్టుబడి సాయాన్ని ఎకరాకు రూ.12వేలకు పెంచాం. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంతో భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబానికి ఏడాదికి రూ.12వేలు అందిస్తున్నాం. వరి ధాన్యానికి మద్దతు ధరతో పాటు సన్నవడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నాం. దీనివల్ల రైతులకు అదనపు ఆదాయం లభించడమే కాకుండా రాష్ట్రంలో సన్నధాన్యం దిగుబడి భారీగా పెరిగింది. దీంతో 275 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తితో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచింది. పెరిగిన ధాన్యం ఉత్పత్తికి తగినట్టుగా రాష్ట్రవ్యాప్తంగా 8వేలకు పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశాం. రైతులు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులు దళారుల బారిన పడకుండా చూస్తున్నాం. భూ వివాదాలు లేని తెలంగాణ లక్ష్యంగా భూ భారతి-2025 చట్టాన్ని తీసుకువచ్చాం. భూ హక్కుల రికార్డులు పక్కాగా నిర్వహించి, భూ యజమానులకు భరోసా కల్పిస్తున్నాం. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నాం.

**యువతే మన భవిష్యత్తు...**

యువతే మన భవిష్యత్తు... అందుకే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన16 నెలల్లోనే 60వేలకు పైగా ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసి, నియామక పత్రాలను అందించాం. డీఎస్సీ ప్రకటించి 10వేల మందికి పైగా ఉపాధ్యాయులను నియమించాం. అంతర్జాతీయ పెట్టుబడులు రావడంతో ప్రైవేట్ రంగంలో లక్ష మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాం. వైద్యరంగంలో, పోలీస్, నీటిపారుదల, సింగరేణి కాలరీస్, ఇలా వివిధ రంగాల్లో ఖాళీలను భర్తీ చేస్తూ నిరుద్యోగులకు భరోసా కల్పిస్తున్నాం. సివిల్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేసి యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నాం. వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నాం. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్య, వైద్య రంగాల్లో ప్రక్షాళనకు విప్లవాత్మక చర్యలు తీసుకున్నాం. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉందని మేం విశ్వసించాం. ప్రైవేటు విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్య ప్రమాణాలు పెంచేందుకు విద్యా కమిషన్‌ను నియమించాం. మెరుగైన విద్య వ్యవస్థ ఏర్పాటుకు సమగ్ర విధానాన్ని రూపొందించాలని కమిషన్‌ను ఆదేశించాం. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ప్రీ స్కూల్ విధానం తీసుకువచ్చే ఆలోచన చేస్తున్నాం. ప్రభుత్వ గురుకులాలు, హాస్టల్స్‌లో మెస్ చార్జీల సమస్యను పరిష్కరించాం. గతంలో ఎప్పుడూ లేని విధంగా డైట్ చార్జీలను 40శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులంతా ఒకే ప్రాంగణంలో చదువుకునేలా యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం. తొలి దశలో రూ.11,600 కోట్లతో 58 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం చేపట్టాం.

# ధ్వజస్తంభ,శిఖర యంత్ర,విగ్రహప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ప్రణవ్




**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూన్ 02 :** హుజురాబాద్ మండల పరిధిలోని వెంకట్రావుపల్లి గ్రామంలో శ్రీ భవాని రామలింగేశ్వరస్వామి దేవాలయ ధ్వజస్తంభ,శిఖర యంత్ర,విగ్రహప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పత్తి కృష్ణారెడ్డి తో కలిసి పాల్గొన్నారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్.ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు.స్వామి దర్శించుకున్న అనంతరం సకాలంలో వర్షాలు కురిసి ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

## ఇందిరమ్మ ఇండ్ల పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ

**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూన్ 02 :** ప్రజా ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రగతి ఫలాలు ప్రతి ఇంటికి చేరి ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ హుజురాబాద్ మండలంలోని తుమ్మనపల్లి గ్రామ పంచాయతీ వద్ద రాష్ట్ర అవతరణ వేడుకలను చాలా ఘనంగా నిర్వహించారు. దీనితో పాటు ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ యంపిటిసి సభ్యులు యాళ్ళ రాజేశ్వర రెడ్డి, మాజీ సర్పంచ్ గూడూరి ప్రతాప్ రెడ్డి ,మాజీ ఉప సర్పంచ్ బేతి రాజిరెడ్డి,కార్యదర్శి సుమన్ గారు మరియు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి మిడిదొడ్డి రాజు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు రత్నాకర్ రెడ్డి, మిడిదొడ్డి ఎల్లమ్మ ,మునిగాల విజయ, మాజీ వార్డు సభ్యులు కనకం బొందయ్య, బొడ ప్రభాకర్ ,పెండ్యాల మొండయ్య, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తాటిపెల్లి లలిత, ఆరపెల్లి లావణ్య ,తిరుమల, శివానందం తదితరులు పాల్గొన్నారు

# కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి మే 02 :** ఈరోజు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ అధ్యక్షతన పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించి తెలంగాణ సాధన కోసం పోరాడిన అప్పటి పార్లమెంటు సభ్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ గారి క్రియాశీలక పాత్రను తెలంగాణ ప్రజల పట్ల అభిమానంతో తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ గారి ఉదార స్వభావాన్ని కొనియాడారు ఈకార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్ ,డైరెక్టర్స్ సముద్రాల కృష్ణ, గట్టు శ్రీధర్ ,జనగాని శివకృష్ణ, మిల్కూరి శ్రీనివాస్, అనిల్ రెడ్డి, ఆకిన పెల్లి బిక్షపతి ,కిత్తే విజేందర్, చకలం దయాకర్, కిన్నెర కృష్ణమూర్తి ,నిగ్గుల లింగయ్య, యాకోబు పాషా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలసాని రమేష్ గౌడ్, బొల్లం రాజిరెడ్డి ,తడక శ్రీకాంత్, మాట్ల రమేష్, పుల్లూరి శ్రీనివాసరావు, పోడేటి బిక్షపతి, చెరుపెల్లి రామచంద్రం, విష్ణుదాసు వంశీధర్ రావు ,నాంపల్లి ప్రభాకర్, గూడెపు మొగిలయ్య ,కొండ తిరుపతి, పల్లె సమ్మిరెడ్డి, అన్నార్ అశోక్ జి మసన చంద్రశేఖర్ ,గూడూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ మిత్రులారా జాగ్రత్త



**కొత్తగూడ,తెలంగాణ సేన న్యూస్:** ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన "భూ భారతీ-2025" చట్టం రెవెన్యూ సదస్సులు తేదీ : 03.06.2025 నుండి కొత్త గూడెం మండల కేంద్రం లో ఉన్న గ్రామాలకు రెవెన్యూ అధికారులు అవగాహన కల్పించుటకు తేదీలను ప్రకటించడం జరిగిందని తుడుం దెబ్బ కొత్తగూడ మండల అధ్యక్షులు పూనేం సందీప్ కుమార్ తెలిపారు. కొత్తగూడెం మండలం పూర్తి ఏజెన్సీ మండలం కావున భారత రాజ్యాంగం కల్పించిన ఐదో షెడ్యూల్ చట్టాలు, హక్కులు అమలులో ఉన్నందున మీ గ్రామానికి/గూడెం కీ వచ్చినటువంటి అధికారులకు ఏజెన్సీ చట్టాలు అయిన 1/59,1/70,పేసా-1996 చట్టం ప్రకారం ఏజెన్సీ గ్రామాలలో అమలు చేయాలనీ దొర పెటేల్,పేసా గ్రామ కమిటీ, ఆదివాసీ యూత్ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్ర%శీ% ఇచ్చి మా గ్రామం / గూడెం ఏజెన్సీ ప్రాంతం కావున మా చట్టాలకి లోబడి ఆదివాసులకు మాత్రమే" భూ భారతి" చట్టంలో అవకాశం కల్పించాలని వివరించండి...ఏజెన్సీ చట్టలను కాపాడే బాధ్యత ప్రతి ఒక్క ఆదివాసీ ది అని గుర్తించు కొండి అని తెలిపారు.

# శ్రీ భక్త ఆంజనేయ స్వామి దేవాలయంలో శిఖర ధ్వజస్తంభ ప్రతిష్టాపన



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి 02 :** మంతెనపల్లి (పెద్ద పాపయ్య పల్లె) గ్రామంలో ధ్వజస్తంభం వేదమంత్రాలతో ప్రతిష్ట చేశారు ప్రతిష్ట అనంతరం అర్చకులు మాట్లాడుతూ ధ్వజస్తంభం చుట్టూ ప్రదక్షిణం చేసిన తరువాత దైవదర్శనం చేసుకోవటం ఆచారం. ధ్వజ స్తంభం దగ్గర కొట్టే గంటను బలి అంటారు. ఒకప్పుడు అడవిలో దారి తప్పిన బాటసారులకు ఎత్తున కనిపించే ధ్వజస్తంభ దీపాలే దారి చూపించేవి. వీటి ఆధారంగా, ఏ గుడినో, పల్లెనో చేరుకొని ప్రజలు అక్కడ తలదాచుకొనేవారనీ, కార్తీకమాసంలో ప్రజలు ధ్వజస్తంభం మీద ఆకాశదీపం వెలిగించి మహాదాత మయూరధ్వజుని గౌరవిస్తారని ,ఆలయమనే దేహానికి గర్భాలయాన్ని ముఖంగాను, ధ్వజస్తంభాన్ని హృదయంగాను పోలుస్తారనీ. ఆలయ ప్రాకారాలు చేతులవంటివి. నిత్యహారతులు జరిగే దేవాలయాలలో షోడశోపచార పూజావిధానం జరగాలంటే ధ్వజస్తంభం తప్పనిసరి. దీపారాధనలు, నైవేద్యం వంటి ఉపచారాలు ధ్వజస్తంభానికి కూడా చేయాలి. దేవాలయాలలో నిర్మలమైన వాతావరణం, భగవద్ధ్యానం వంటివి మానసిక ప్రశాంతత కలిగిస్తాయి అని. ఆలయంలో మూలవిరాట్టు ఎంత ముఖ్యమో ధ్వజస్తంభం కూడా అంతే ముఖ్యం. ధ్వజస్తంభం ఉంటేనే దేవాలయానికి ఆలయత్వం ఉంటుంది అని వివరించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు , బిఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ మండల అధ్యక్షులు సంగెం ఐలయ్య, భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ లింగం సార్ జన్మదిన వేడుకలు



**తెలంగాణ సేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో డాక్టర్ లయన్ లింగం సార్ జన్మదినం సందర్భంగా సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ లింగంకు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా, లయన్ నంగునూరి సత్యనారాయణ, లయన్ పరమేశ్వర చారి, లయన్ మల్లేశం గౌడ్ మాట్లాడుతూ, డాక్టర్ వృత్తిలో కొనసాగుతూ సమాజ సేవే పరమావధిగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న డాక్టర్ లింగం సార్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ,డాక్టర్ కుమారస్వామి, గుడాల రాధాకృష్ణ, దొంతుల సత్యనారాయణ, టీచర్ నర్సింలు, విజయ్ భాస్కర్, మధు, డాక్టర్ లింగం కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# డీసీపీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన డీసీపీ



**తెలంగాణ సేన :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జోన్ డీసీపీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన డీసీపీ అక్షాంశ్ యాదవ్. ఈ సందర్భంగా ఆయన గౌరవ వందనం స్వీకరించారు.

# కొత్తగూడలో స్వరాష్ట్ర తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## జాతీయ జెండా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరణ చేసిన వజ్జ సారయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు.




**కొత్తగూడ తెలంగాణ సేన :** మండలంలోని కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి సూచనల మేరకు జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గ్రామ కమిటీ నాయకులు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించినారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు త్రివర్ణ పతాకం జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు తధానంతరం వారు మాట్లాడుతూ... జూన్ 2 స్వరాష్ట్ర స్వప్నం సాకారం అయిన రోజుఆరున్నర దశాబ్దాల ఆకాంక్షలు నెరవేరిన రోజు నాలుగున్నర కోట్ల ప్రజల ఆత్మగౌరవ నినాదం ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితం అలుపెరగని పోరాటాలతో సాధించిన అంతిమ విజయం అసాధ్యభావనను, సుసాధ్యాం చేసిన శుభదినం స్వేచ్ఛ, సమానత్వం, సంక్షేమం, అభివృద్ధితో విరాజిల్లుతున్న మన ప్రజాపాలనకు నిలువెత్తు నిదర్శనం..తెలంగాణ ప్రజల కాంక్షను తీర్చిన తల్లి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన శ్రీమతి సోనియా గాంధీ కి కృతజ్ఞతలు తెలుపుతూ.. రాష్ట్ర ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి, కొత్తగూడ బ్లాక్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి.లావణ్య వెంకన్న జిల్లా నాయకులు, బానోత్ విజయ రూప్సింగ్ ఎక్స్ ఎంపీపీ & జిల్లా ప్రధాన కార్యదర్శి. పులుసం పుష్పలత ఎక్స్ జెడ్పిటిసి. బిట్ల శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి.ఇర్ప రాజేశ్వర్ మండల అధికార ప్రతినిధి. బోయినేని ప్రశాంత్ రెడ్డి యూత్ మండల అధ్యక్షులు. వల్లపు రంజిత్ జిల్లా ఓబీసీ నాయకులు. నోముల ప్రశాంత్ యాదవ్ జిల్లా యూత్ నాయకులు సిరిగిరి సురేష్ మండల సోషల్ మీడియా. కే దాసుప్రసాద్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు. బోడ ఈరియా నాయక్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు. కట్రోజు బిక్షపతి బీసీ సెల్ మండల నాయకులు. శిరబోయిన సాయి యాదగిరి కిరణ్. మెకానిక్ కృష్ణ. జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

# హామీలను అమలు చేయాలి

## శాసన మండలి పరిషత్ చైర్మన్ కు వినతి పత్రం అందజేసిన

## తెలంగాణ అమరవీరుల కుటుంబాల కమిటీ జిల్లా కన్వీనర్ , కో కన్వీనర్ బర్రె సుదర్శన్, కొడారి వెంకటేష్



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ జూన్ 2. :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం అమరులైన కుటుంబాలకు ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి అని తెలంగాణ అమరవీరుల కుటుంబాల కమిటీ జిల్లా కన్వీనర్ , కో- కన్వీనర్ బర్రె సుదర్శన్ ,కడారి వెంకటేష్. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కి వినతిపత్రం సమర్పించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న గుత్తా సుఖేందర్ రెడ్డి కి అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు అమరవీరుల కుటుంబాలకు ఇచ్చిన హామీలైన ప్రతి అమరవీరుల కుటుంబానికి . రూ.25 వేల పెన్షన్, 250 గజాల ఇంటి స్థలాలు ఇవ్వాలని వారు కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క లతో అమరవీరుల కుటుంబాల సభ్యులు కలిసి మాట్లాడే అవకాశం కల్పించాలని, సుఖేందర్ రెడ్డి ని కోరారు. రాష్ట్ర శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ సానుకూలంగా స్పందించి, రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో అమరవీరుల కుటుంబాల సభ్యులు కోట్యా నాయక్, జ్యోత్స్న , రవి, లలిత, శిరీష, స్వాతి, వాసవి , కృష్ణవేణి, తదితరులు ఉన్నారు.

**అవతరణ దినోత్సవ ఏర్పాట్లపై అసంతృప్తి**

జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై తెలంగాణ రాష్ట్ర అమరవీరుల కుటుంబాల కమిటీ జిల్లా కన్వీనర్ బర్రె సుదర్శన్, కో- కన్వీనర్ కొడారి వెంకటేష్ లు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆవిర్భావ ఉత్సవ వేడుకల్లో తెలంగాణ సిద్ధాంతకర్త, మూడు తరాల తెలంగాణ ఉద్యమానికి దిక్సూచి కొత్తపల్లి జయశంకర్ సార్ ఫోటోను ఉత్సవాల్లో ఏర్పాటు చేయకపోవడం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అసువులు బాసిన, అమరవీరుల కుటుంబాలకు చెందిన కుటుంబ సభ్యులను గౌరవించకపోవడం చాలా విచారకరమని వారన్నారు. అలాగే ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించే విద్యార్థులు ఎండలో ప్రదర్శనలు చేయడం కొంత అసంతృప్తి కలిగించిందని వారు తెలిపారు.

# అమరుల స్వప్నం ఇంకా మిగిలే ఉంది

## తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర నాయకులు పందుల సైదులు



**నల్గొండ జిల్లా, తెలంగాణ సేన :** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి పుష్కర కాలం కావస్తున్నప్పటికి అమరులు ఆకాంక్షించిన స్వప్నం ఇంకా మిగిలే ఉందని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర నాయకులు పందుల సైదులు అన్నారు.స్థానిక నల్లగొండ పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉద్యమకారుల,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అమరులను స్మరించుకుంటూ అమరులకు స్మృతి దీపం పేరిట కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు ప్రజా సంఘాల నేతలు పందుల సైదులు, ఇందూరి సాగర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రపంచ పటంలో తెలంగాణ కు ప్రత్యేక స్థానం ఉందన్నారు.సబ్బండ వర్గాలు సామూహికమై, నిర్బంధాలకు ఎదురీది సీమాంధ్ర పెత్తనాన్ని ధిక్కరించి,వంధలాది అమరుల త్యాగాలు చేస్తే ఆరు దశాబ్దాల కల సాకారం అయింది అన్నారు.అమరులు ఆకాంక్షించిన ఉద్యమ ఆకాంక్షలకు నడుస్తున్న పాలనకు ఏమాత్రం పొంతనలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమ ట్యాగ్ లైన్ అయినా నీళ్లు నిధులు నియామకాల గురించి పాలనా విధానాలలో స్థానమే లేకుండా పోయిందన్నారు. ప్రజాస్వామ్య పౌర హక్కులు కాపాడబడతాయని కలలుగన్న ఉద్యమకారుల హక్కులను పాలకులు నిరంతరయంగా ఉల్లంఘిస్తూనే ఉన్నారన్నారు. పుష్కర కాలంలో తెలంగాణ అప్పుల కుప్పగా మారిందే తప్ప అభివృద్ధి ఆమడ దూరం కూడా జరగలేదని ఇది తెలంగాణ ప్రజలు ఆకాంక్షించిన ప్రజాస్వామిక తెలంగాణకు విరుద్ధమన్నారు. తెలంగాణ సంపదమొత్తం కొద్దిమంది వ్యక్తుల చేతుల్లో కేంద్రీకరించుకొని పాలిస్తున్నారని ఇది నిరంకుశ విధానాలకు నిదర్శనం అన్నారు. ఫ్యూచర్ సిటీ,స్మార్ట్ సిటీ,ట్రిపుల్ ఆర్ పేరు మీద హైదరాబాద్ చుట్టు మాత్రమే చర్చ చేస్తున్నారు తప్ప గ్రామీణ ప్రాంతాలను వాటి అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు.సంక్షేమ పథకాలు పడకేసినాయని, అభివృద్ధి పేరుతో జపం చేస్తున్నారని, ఉద్యోగ అవకాశాలు సన్నగిల్లినాయని ,నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని మొత్తంగా తెలంగాణ వస్తే మా జీవితాలు బాగుపడతాయని కలలుగన్న తెలంగాణ ప్రజల ఆశలపై పాలకులు నిప్పులు చల్లుతున్నారని వారన్నారు.నాటి పాలకులైనా , నేటి పాలకులైన సీమాంధ్ర పెత్తందారీ విధానాలనే కొనసాగిస్తున్నారు.ఇది తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకం.కేంద్ర ప్రభుత్వం విభజన చట్టంలోని హామీలను,తెలంగాణకు రావాలిసిన న్యాయమైన కృష్ణా నది జలాలను నేటికి పరిష్కరించకపోవడం తెలంగాణ పట్ల బిజెపికి ఉన్న సవతి తల్లి ప్రేమకు నిదర్శనం అన్నారు. తెలంగాణ ప్రజలోల ఉద్యమ చైతన్యాన్ని రగిలించి ఉద్యమ ఆకాంక్షలను సాధించుకోవాల్సిన బాధ్యత తెలంగాణ లోని పౌర సమాజం పై ప్రజాస్వామ్యవాదులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు ప్రజాసంఘాల నాయకులు కే.పర్వతాలు, చీర పంకజ్ యాదవ్, పన్నాల గోపాల్ రెడ్డి,బోనగిరి దేవేందర్, బకరం శ్రీనివాస్, ఇందూరి సాగర్,అయితగోని జనార్దన్ గౌడ్ ,ఆర్ విజయ్ కుమార్,గూడూరు జానకిరామ్ రెడ్డి,బెల్లంకొండ హరికృష్ణ,తోట నరసింహ్మాచారి, రుద్రాక్షి దుర్గయ్య ,ఏడుకొండలు ఖుర్షిద్ మియా, వెంకటేశ్వర్లు,మల్లెపాక వెంకన్న,బొజ్జా దేవయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



**జడ్చర్ల , తెలంగాణ సేన :** జడ్చర్ల నియోజకవర్గం వ్యాప్తంగా తెలంగాణ అవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని వివిధ మండల లో ఆవిర్భారణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు జడ్చర్ల కేంద్రం ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే జానంపల్లి అనిరుద్ రెడ్డి గారు జాతీయ జెండాను ఆవిష్కరించారు సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జ్యోతిరావు పూలే శ్రీకాంత్ ఆచారి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు పాల్గొన్నారు

# ఇక్కడ కస్టమర్ ను ఉట్టి చేతులతో పంపేదేలే..!

## ఇదే చండూరు ధనలక్ష్మి మార్కెట్ స్పెషల్!




**చండూరు,తెలంగాణ సేన:** చండూరు మున్సిపాలిటీ భవనం వెనుక, కూరగాయల అంగడిలో గల ధనలక్ష్మి చికెన్ మార్కెట్కు వచ్చే కస్టమర్లను గత నాలుగేళ్లుగా రిటర్న్ గిఫ్ట్ లేకుండా ఉట్టి చేతులతో పంపించడం లేదు. కొత్తిమీర, పుదీనా,కోడిగుడ్లు, మసాలా పొట్లాలు... ఇలా ఏదో ఒక గిఫ్ట్ ఇస్తున్నారు. దీని యజమాని తమ్మడగోని రామకృష్ణకు ఈ వ్యాపారంలో 17 ఏళ్ల సుదీర్ఘ అనుభవం ఉంది. చండూరులో ఏడేళ్లుగా వ్యాపారం నడిపిస్తున్నారు. నాలుగేళ్లుగా రిటర్న్ గిఫ్ట్ ఇస్తున్నారు. సొంత వాహనాల ద్వారా హోల్సేల్ గా కూడా ఇతర షాపులకు సప్లై చేస్తున్నారు. వివాహాది శుభకార్యాలకు హోల్సేల్ లో కూడా చికెన్ సప్లై చేస్తున్నారు. మార్కెట్ రేటుతో చూస్తే తమ వద్ద ఓ రూపాయి తక్కువ ఉంటుందని యజమాని రామకృష్ణ చెబుతున్నారు. ధర విషయంలో నాలుగు షాపులు తిరిగాకే మా వద్దకు రండి అంటూ కూడా చెప్పుకొస్తున్నారు. సుచి, రుచి విషయంలో ఎంత మాత్రం కాంప్రమైజ్ లేదంటున్నారు. రామకృష్ణ. ఈయన స్వతహాగా క్రికెట్ క్రీడాకారుడు ఇప్పటికే జాతీయస్థాయిలో అనేక క్రికెట్ పోటీల్లో పాల్గొని అవార్డులు గెలిచారు.

# జర్నలిస్టులకు అండగా టీజేయు

## - కప్పర ప్రసాదరావు



**తెలంగాణసేన :** జర్నలిస్టుల హక్కుల కోసం తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద రావు అన్నారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లో నిర్వహించిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ సమావేశంలో కప్పర ప్రసాద్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది గానీ జర్నలిస్టుల సమస్యలు మాత్రం తీరలేదని గతంలో లబ్ధి పొందిన జర్నలిస్టులే నేటికీ లబ్ధి పొందుతున్నారని నష్టపోయిన జర్నలిస్టులు ఇంకా అలానే ఉన్నారన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు అందించాలని ఇళ్ల స్థలాల కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న జర్నలిస్టులకు తీరని కలగానే ఇళ్ల స్థలాల కోరిక మిగిలిందన్నారు. తెలంగాణ వస్తే జర్నలిస్టుల సమస్యలు తీరుతాయి అనుకొని ఉద్యమాల్లో ఉద్యోగాలను ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేసిన ఉద్యమ జర్నలిస్టులకు నేటికీ న్యాయం జరగలేదన్నారు. కెసిఆర్ ప్రభుత్వం జర్నలిస్టులను తన ప్రచారానికి వాడుకొని మోసం చేశారని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అయిన జర్నలిస్టులకు న్యాయం చెయ్యాలి అన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చిన చరిత్ర వైయస్ రాజశేఖర్ రెడ్డి కే దక్కుతుందని అదేవిధంగా నేటి పాలకులు కూడా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలతో పాటు హెల్త్ కార్డులు ఉచిత విద్య లాంటి కోరికలు నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు దేవులపల్లి ఎల్లయ్య ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి వైస్ ప్రెసిడెంట్ ఆర్.పి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీకాంత్ చారి, పశుపతినాథ్, చంద్ర శేఖర్ గుప్తా, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# నేత్ర దానం మహా దానం

## - నంగునూరి సత్యనారాయణ



**తెలంగాణసేన :** సిద్దిపేట జిల్లా జగదేవ్పూర్ ఆర్యవైశ్య సంఘం పెద్దలు వల్లాల ఈశ్వరయ్య ఆకాల మరణం చెందారు, వారి కుటుంబ సభ్యుల కోరిక మేరకు లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ గజ్వేల్ మరియు జగదేవ్పూర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కీర్తిశేషులు వల్లాల ఈశ్వరయ్య నేత్రాలను సేకరించి కంటి చూపు కోల్పోయిన వారికి అందజేసే విధంగా కంటి వైద్యులు డాక్టర్.మహేష్, గజ్వేల్ కంటి ఆసుపత్రి వారికి అందజేయడం జరిగింది ఈ సందర్భంగా లయన్ నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ నేత్ర దానం మహా దానం అని, నేత్ర దానం చేయడం సహకరించిన జగదేవ్పూర్ ఆర్యవైశ్య సంఘం నాయకులకు మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ గజ్వేల్ వారికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో లయన్ దొంతుల సత్యనారాయణ, బుద్ధ చిన సత్యం, మడిపడిగ చంద్ర శేఖర్, కుకటపు కొండలు, బుద్ధ నాగరాజు, అమర రాము, కూర శ్రీనివాస్, కిరణ్, రామ్ నివాస్, ఆర్యవైశ్య నాయకులు,లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ హుజూరాబాద్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## అమరవీరుల స్థూపానికి నివాళులు, జాతీయ జెండా ఆవిష్కరణ



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూన్ 02 :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ హుజూరాబాద్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు నేతృత్వంలో అమరవీరుల స్థూపానికి పుష్పగుచ్చాలు అర్పించి, జాతీయ జెండా ఆవిష్కరించారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ‘%"%తెలంగాణ రాష్ట్రం కోట్లాది ప్రజల కల,అమరవీరుల త్యాగఫలం అని ఇది ఎందరో పోరాటాల ఫలితంగా సాధ్యమైంది.కార్మికులు, రైతులు, ప్రభుత్వ%-%ప్రైవేటు ఉద్యోగులు, యువత, మహిళలు, మేధావులు, కళాకారులు, రచయితలు, రాజకీయ నాయకులు, కుల సంఘాలు, ప్రజా సంఘాల పాత్ర లేకుండా ఈ తెలంగాణ సాధ్యం కాలేదు,అని అన్నారు.తెలంగాణ సాధనలో భారతీయ జనతా పార్టీ పూర్తి మద్దతు తెలిపిందని, ముఖ్యంగా స్వర్గీయ సుష్మా స్వరాజ్ పార్లమెంట్‌లో తెలుగులో విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ కోసం బలిదానాలు వద్దు, తెలంగాణ చూడడం కోసం బతకాలని అన్నారని ఆయన గుర్తు చేశారు. ఆమెను ‘తెలంగాణ చిన్నమ్మ’గా ప్రజలు గౌరవించారని అన్నారు.తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడినవారి త్యాగాలకు నిజమైన గౌరవం ఇవ్వాలంటే, బీజేపీ తెలంగాణలో అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. నేడు తెలంగాణ అప్పుల కుప్పగా మారిందని, ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. “తెలంగాణ అమరవీరుల ఆత్మలకు శాంతి చేకూరాలంటే రాష్ట్రం మళ్లీ ప్రజల చేతిలోకి రావాలి,” అని తూర్పాటి రాజు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, మాజీ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, నాయకులు కొలిపాక శ్రీనివాస్, బొరగల సారయ్య, యల్ల సంజీవరెడ్డి, సబ్బని రమేష్, తిప్పబతినీ రాజు, కొలిపాక వెంకటేష్, కొడిమ్యల పవన్, భాస్కర్ యాదవ్, మాడ సందీప్, పోతుల సంజీవ్, పల్లె వీరయ్య, వేముల హృతిక్, ఆవుల సదయ్య, తాళ్లపల్లి దేవేంద్ర, గుడిపాటి కొండల్ రెడ్డి, కాపర్తి అనిల్, రాజూరి సాయితేజ, గుల్ల అనిల్, మధిర రమేష్, రాపాక రాజు, అనిశెట్టి సాంబశివ, ముశం వెంకటేశ్వర్లు, దోరీ ఐలయ్య, వోడ్నాల విజయ్, నాలుగూరి అపర్ణ, మొలుగూరి నాగేష్, తాళ్లపల్లి హరీష్, గంధం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయిలో దేశంలో అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి

**తెలంగాణ రైజింగ్ 2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుంది**

**సర్వతో ముఖాభివృద్ధి కి సంక్షేమం అభివృద్ధి పథకాలు**

**భూ సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టం**

**రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు లో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, కలెక్టర్ హనుమంతరావు, డిసిపి అక్షాంష్ యాదవ్ తో కలసి పోలీసు వందనం స్వీకరించారు**



. **భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూన్ 2 :** తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచస్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు సీఎం ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది అని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రకటించారు. సోమవారం కలెక్టరేట్ లో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని పతాకావిష్కరణ గావించారు. రాష్ట్రాభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించినట్లు ఇటీవల జరిగిన నీతి అయోగ్ సమావేశంలో సీఎం వెల్లడించినట్లు గుర్తు చేశారు. రైజింగ్-2047 కీలకంగా నాలుగు అంశాలు పేదల సంక్షేమం, సమగ్రపాలసీల రూపకల్పన, ప్రపంచస్థాయి ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. లక్ష్యాసాధనకు ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు చేపట్టింది అని తెలంగాణ సమగ్రాభివృద్ధికి ఇప్పటికే వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టీస్ పాలసీ, గ్రీన్ ఎనర్జిపాలసీ, ఇన్ఫ్రా అండ్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను ప్రభుత్వం సిద్ధం చేసింది అన్నారు. విజన్ డాక్యుమెంట్ భవిష్యత్ తెలంగాణకు ఒక భగవద్గీత. ఇది తెలంగాణ రూపు రేఖలనే మార్చేస్తుంది అని తెలిపారు.

**ఆడబిడ్డలకు అండదండలు**

ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి తాండవిస్తుంది అని అందుకే, రాష్ట్రంలో కోటిమంది ఆడ బిడ్డలను కోటీశ్వరుల ను చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుంది అని ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ .500 కే వంటగ్యాస్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, ఇందిరమ్మ ఇళ్ళు వంటి పథకాలతో పాటు, సంపన్నులతో సమానంగా తెలంగాణ మహిళలతో విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయించాలని ప్రభుత్వం నిర్ణయించింది అని తెలిపారు. మహిళలు పెట్రోలు బంకుల , మహిళా శక్తి క్యాంటీన్ లు నిర్వహణ చేపట్టారు అని శిల్పారామంలో 100 ఇందిరా మహిళా శక్తి స్టాళ్ళను ప్రభుత్వం ప్రారంభించినట్లు వివరించారు. మహిళా సంఘాల ద్వారా 600 బస్సులు కొనుగోలు చేయించి, ఆర్టీసీకి అద్దెకు ఇవ్వాలని నిర్ణయించాం అని,ఇందులో 150 బస్సులు ఇప్పటికే అంద జేయటం జరిగింది అన్నారు.మహా లక్ష్మి పథకం ద్వారా మన జిల్లాలో ఇప్పటి వరకు ఆర్టీసీ బస్సులలో 1 కోటి 31 లక్షల మహిళా ప్రయాణికులకు రూ .65 కోట్ల 92 లక్షల తో ఉచిత ప్రయాణం కల్పించనైనది అని వంట గ్యాస్ సిలిండర్ ను తక్కువ ధరకు అందించాలని ఉద్దేశ్యంతో రూ .500 కు ఎల్ పి జి సబ్సిడీ సిలిండర్ ఇవ్వాలని సంకల్పించి, అందులో భాగంగా మన జిల్లాలో 1 లక్ష 25 వేల 910 మంది మహాలక్ష్మి పథకం క్రింద అర్హులుగా గుర్తించి, 5 లక్షల 56 వేల 172 సిలిండర్ల ను అందచేసి రూ.17 కోట్ల 05 లక్షల ను వారి ఖాతాలలో సబ్సిడీ మొత్తము ను జమ చేయడం జరిగింది అన్నారు.

గృహజ్యోతి పథకంలో భాగంగా ఇప్పటివరకు రూ .53 కోట్ల 13 లక్షల 87 వేల విలువ గల విద్యుత్ ను 1 లక్ష 45 వేల 774 మంది వినియోగదారులకు మార్చి 2024 నుండి జీరో బిల్ ఇవ్వడం జరుగుచున్నది అని నిరుపేదలకు నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం.రాష్ట్రంలో 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం లక్ష్యం. మహిళల పేరు మీదనే ఇండ్ల మంజూరు చేయడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా మొదటి విడతగా ప్రతి మండలానికి ఒక గ్రామం చొప్పున, 17 గ్రామాల నుంచి 762 మంది లబ్దిదారులకు మంజూరు చేయడం జరిగింది అని మొదటి విడతలో మంజూరి చేసిన గ్రామాలలో ఇప్పటివరకు 492 ఇండ్లకు మార్కింగ్ చేయటం ఇందులో 268 ఇండ్లు బేస్మెంట్ స్టేజి లో ఉండగా, 37 ఇండ్లు రూఫ్ స్టేజ్ లో . 8 ఇండ్లు స్లాబ్ లు పూర్తి అయినట్లు వివరించారు. రెండవ విడతలో 8 వేల 191 మంది లబ్దిదారులను ఎంపిక చేయడం జరిగినది చెప్పారు.

రాష్ట్రంలో గిరిజన ప్రాంతాలలోని చెంచులకు 10 వేల గృహాలు కేటాయింపు. దేశ వ్యవసాయ చరిత్రలో నిలిచిపోయేలా అధికారంలోకి వచ్చిన కేవలం ఎనిమిది నెలల కాలంలో 25 లక్షల 35 వేల 964 మంది రైతులను రుణ విముక్తులను చేయడం జరిగింది అని రూ. 20,617 కోట్ రుణమాఫీ , రైతుకు పెట్టుబడి సాయం పెంచి, రైతు.భరోసా పథకం కింద ఎకరానికి 12,000 రూపాయలు ఆర్థిక సహాయ అందజేస్తున్నట్లు వెల్లడించారు.రైతులు పండించిన ప్రతి గింజ నూ కొనుగోలు చేస్తూ, ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతు ఖాతాలో నగదు జమ చేయడం జరిగిందన్నారు.గత ఏడాది 2.90 కోట్ల టన్నుల ధాన్యం పండించి తెలంగాణ రైతులు దేశానికే ఆదర్శంగా నిలిచారు అని అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 10 వేల రూపాయలు పరిహారం ఇస్తున్నాం అని తెలిపారు. జూన్ 3 వ తేదీ నుండి జిల్లాలోని అన్నీ రెవెన్యూ గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించబోతున్నాం అని భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏడాదికి రూ.12 వేల ఆర్థిక సహాయం అంద జేయటం జరుగుతోంది అన్నారు రైతు బీమా పథకం ద్వారా మన జిల్లాలో గత సంవత్సరము నుండి మరణించిన 366 మంది రైతుల కుటుంబాలకు రూ.18 కోట్ల 30 లక్షల వారి నామిని ఖాతాలలో జమ చేయడం జరిగింది అని వివరించారు.ఈ కార్యక్రమము క్రింద మన జిల్లాలో ఇప్పటి వరకు 4 దఫాలుగా 76 వేల 250 మంది రైతులకు రూ .625 కోట్ల 45 లక్షల ఋణ మాఫీ చేయడం జరిగింది పేర్కొన్నారు.

రైతు భరోసా రైతుకు పెట్టుబడి సాయం పెంచి, రైతు భరోసా పథకం కింద ఎకరానికి రూ .12,000 ఆర్థిక సహాయం అందిస్తున్నాం. రైతు భరోసా పథక%శీ% క్రింద జిల్లాలో 1 లక్షా 88 వేల 526 మంది రైతులకు రూ.174 కోట్ల 11 లక్షల రైతుల ఖాతాలలో జమ చేయడము జరిగింది అన్నారు.అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 10 వేల రూపాయలు పరిహారం ఇస్తున్నా. పేదల ఆకలి తీర్చటం తో పాటు, వారు ఆత్మగౌరవంతో జీవించేందుకు ఇందిరమ్మ ఇళ్ళు, సన్నబియ్యం పథకాలను అమలు చేస్తున్నాం. జిల్లాలో 515 రేషన్ షాపుల ద్వారా మొత్తం 2 లక్షల 18 వేల 963 కుటుంబాలకు సన్నబియ్యం పంపిణి చేయడం జరుగుచున్నది అని జిల్లాలో నూతన రేషన్ కార్డుల మంజూరి ప్రక్రియ జరుగు తుంది అని, మార్చి 2025 నుంచి నేటివరకు 1 వేయి 915 నూతన కార్డులు మంజూరి చేయగా, 45 వేల 578 యూనిట్లు చేర్పులు చేయడ%శీ% జరిగింది మరియుయు రేషన్ పంపిణి చేయటం జరుగుతుంది. షెడ్యూల్ కులాల విద్యార్థుల కొరకు జిల్లాలోని 19 వసతి గృహములలో 1 వేయి 85 మందికి, అలాగే 2 కళాశాల వసతి గృహాలలో 246 మందికి ప్రవేశం కల్పించడం జరిగినది అని తెలిపారు. పోస్టు మెట్రిక్ ప్రీ మెట్రిక్ ఉపకార వేత నముల ద్వారా 2024-25 సంవత్సర%శీ% లో 3 వేల 484 మంది విద్యార్థినీ, విద్యార్థులకు రూ .10 కోట్ల 49 లక్షలఈ మంజూరి చేయనైనది. బెస్ట్ అవైలబుల్ స్కీం ద్వారా 2024-25 సంవత్సర%శీ%లో ప్రవేశాల కొరకు రూ 93 లక్ష 52 వేల తో 315 మంది విద్యార్థులకు ఖర్చు చేయడం జరిగింది అన్నారు. పారదర్శకంగా కుల.గణన నిర్వహించి , బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది అని జిల్లాలో అన్ని గ్రామ పంచాయితీలలో 6 మున్సిపాలిటీలలో సాంఘిక, విద్య,ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ కుల సర్వే ద్వారా 2 లక్షల 60 వేల 766 కుటుంబాలను సర్వే నిర్వహించడం జరిగింది అని తెలిపారు .సర్వే డేటా మొత్తం కంప్యూటరీకరణ పూర్తి చేయడం జరిగింది అని యువత భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ, యువత ఉపాధి, ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది. మొదటి ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసింది అని 3 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించి, ప్రయివేటు రంగంలో లక్ష ఉద్యోగాలు సృష్టిస్తున్నాం అని స్పష్టం చేశారు.రాజీవ్ అభయ హస్తం పథకం కింద సివిల్స్ చదివే వారికి ఆర్థిక సహాయం అందిస్తున్నాం. హైదరాబాద్ కు అంతర్జాతీయ హంగులు నగరాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధిచేసేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి అన్నారు మెట్రో విస్తరణకు శ్రీకారం చుట్టాం అని జీ.హెచ్.ఎం.సి లో కంటోన్మెంట్ విలీనం చేయాలన్న ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చాం.ఫ్యూచర్ సిటీ పేరుతో 30 వేల ఎకరాలలో సరికొత్త నగర నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది అభివృద్ధి ప్రణాళికలో రాష్ట్రాన్ని మూడు జోన్లుగా వర్గీకరించాం అని అవుటర్ రింగ్ రోడ్డు లోపల నగరాన్ని కోర్ అర్బన్ తెలంగాణగా, ఔటర్ రింగ్ రోడ్డు-ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్డు మధ్య ప్రాంతాన్ని అర్బన్ తెలంగాణగా, రీజినల్ రింగ్ రోడ్డు ఆవల ప్రాంతాన్ని రూరల్ తెలంగాణగా నిర్ణయించాం వరంగల్ విమానాశ్రయాన్ని సాధించాం. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ వేదికపై ఆవిష్కరించడంలో విజయం సాధించాం. అమెరికా, దక్షిణకొరియా, సింగపూర్, దావోస్, జపాన్ దేశాలలో పర్యటించి భారీగా పెట్టుబడులు సాధించాం. హైదరాబాద్ వేదికగా పలు గ్లోబల్ ఈవెంట్లు నిర్వహించాం. ఏఐ గ్లోబల్ సమ్మిట్, బయో ఏషియా సదస్సు, ప్రపంచ సుందరి పోటీలను విజయవంతంగా నిర్వహించాం అని తెలిపారు ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోహత్సకాలను అందిస్తున్నది. రైతులకు ఆయిల్ పామ్ మొక్కలు, ఎరువులు, అంతర పంటల సాగు మరియు డ్రిప్ ఇరిగేషన్ కొరకు ఎకరాకు రూ .50 వేల 918 రాయితీ గా అందించడం జరుగుతున్నది. మన జిల్లాలో ఇప్పటివరకు 4 వేల 500 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగుచేయబడుచున్నది. 2025-26 సంవత్సరములో 3 వేల 500 ఎకరాల లక్ష్యాన్ని నిర్దేశించడం గత ఎన్నో ఏళ్ళుగా ఎదురుచూస్తున్న ఆలేరు నియోజకవర్గ ప్రజల కోరిక అయిన గంధమల్ల ప్రాజెక్టును అప్పటి ప్రభుత్వము 9.86 టి ఎం సి ల సామర్థ్యంతో పరిపాలన అనుమతులు ఇచ్చినది, ఇంతటి సామర్థ్యంతో చాలా గ్రామాలు ముంపునకు గురి అయ్యేవి, అయితే ఈ ప్రభుత్వము 1.410 టి ఎం సి ల సామర్థ్యంతో ఒక్క గ్రామము కుడా ముంపునకు గురి కాకుండా రూ .571 కోట్ల తో గంధమల్ల జలాశయానికి పరిపాలన అనుమతులు ఇచ్చినది వివరించారు. ఈ ప్రాజెక్ట్ క్రింద ఆలేరు నియోజకవర్గంలో 56 వేల ఎకరాల ఆయకట్టు మరియు 50 చెరువులను నింపడానికి వీలవుతుంది. ఈ నెల 6 న రేవంత్ రెడ్డి గంధమల్ల జలాశయం శంకుస్థాపన చేయడానికి జిల్లాకు వస్తున్నారు. నృసింహ సాగర్ రిజర్వాయర్(బస్వాపూర్ రిజర్వాయర్):నృసింహ సాగర్ 11.39టి ఎం సి ల సామర్థ్యము తో రిజర్వాయర్ నిర్మాణము ఇప్పటివరకు రూ .1 వేయి 571 కోట్ల వ్యయంతో 84 శాతం పనులు పూర్తి అయినవి. భునియాదిగాని, పిల్లాయిపల్లి మరియు ధర్మారెడ్డి కాలువలు:లి భునియాదిగాని కాలువ గతంలో మిగిలి పోయిన పనులకు, తిరిగి పనులు ప్రారంభించుటకు గాను మరియు డిస్ట్రిబ్యూటరీ కాలువల నిర్మాణము కొరకు రూ.195 కోట్ల తో ఈ సంవత్సం జనవరి 27న ఒప్పందం జరిగింది. ఈ కాలువ యొక్క పనులు పురోగతిలో ఉన్నవి. ఈ కాలువ ద్వారా 14 వేల 575 ఎకరాల నూతన ఆయకట్టు అభివృద్ధి లోకి వస్తుంది మరియు చెరువుల క్రింద 6 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుంది. పిల్లాయిపల్లి కాలువ గతంలో మిగిలి పోయిన పనులకు తిరిగి పనులు ప్రారంభించుటకు గాను రూ .58 కోట్ల 30 లక్షల తో ఈ సంవత్సం మే 3 న ఒప్పందం జరిగింది. ఈ కాలువల యొక్క పనులు పురోగతిలో ఉన్నవి ఈ కాలువ ద్వారా 16 వేల 525 ఎకరాల నూతన ఆయకట్టు అభివృద్ధి లోకి వస్తుంది. సుమారు 84 చెరువుల క్రింద 6 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుంది. ధర్మారెడ్డి కాలువ గతంలో మిగిలి పోయిన పనులకు తిరిగి పనులు ప్రారంభించుటకు గాను రూ.84 కోట్ల తో ఈ సంవత్సరం మార్చి 29న ఒప్పందం జరిగింది. ఈ కాలువల యొక్క పనులు పురోగతిలో ఉన్నవి ఈ కాలువ ద్వారా 12 వేల 661 ఎకరాల నూతన ఆయకట్టు అభివృద్ధి లోకి వస్తుంది మరియు 5 వేల 126 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుంది. జిల్లాలో వృద్ధాప్య, వితంతు, వికలా%శీ%గుల, కల్లుగీత, చేనేత, ఒంటరి మహిళలు మరియు బీడి కార్మికులు మొత్తం 99 వేల 402 మంది లబ్దిదారులకు నెలకు 24 కోట్ల 88 లక్షల రూపాయల పెన్షన్ ను పంపిణి చేయడము జరుగుచున్నది. జిల్లాలో 8 గిరిజన వసతి గృహాలలో 694 మంది విద్యార్థులు వసతి పొందుతున్నారు. పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్స్ క్రింద 1 వేయి 64 విద్యార్థినీ విద్యార్థులకు 96 లక్షల 88 వేల రూపాయలు వారి బ్యాంక్ ఖాతాలలో జమ చేయడము జరిగినది. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి క్రింద ఇద్దరు గిరిజన విద్యార్థులకు 20 లక్షల రూపాయలు మంజూరీ చేయనైనది. గిరిజనుల భూములకు సాగునీరు, విద్యుత్ సదుపాయానికి “ఇందిర సౌర గిరి జల వికాసం” కార్యక్రమం ప్రారంభం. జిల్లాలో మూడు మైనారిటీ గురుకుల పాఠశాలలలో 860 మంది విద్యార్థులకు విద్యాబోధన జరుగుచున్నది మరియు జిల్లాలో 3 మైనారిటీ గురుకుల జూనియర్ కళాశాలలో 240 విద్యార్థులకు విద్యాబోధన జరుగుతుందని జిల్లాలో సమగ్ర శిశు అభివృద్ధి పథకం ద్వారా 4 ప్రాజెక్టుల పరిధిలో 901 అంగన్ వాడీ కేంద్రాలు పనిచేయుచున్నవి. ఆరోగ్య లక్ష్మి పథకం ద్వారా 7 వేల 874 మంది బాలింతలకు, గర్భవతులకు మరియు 12 వేల 741 మందికి 3 నుంచి 6 సంవత్సరాల పిల్లలకు పోషక ఆహారం అందిస్తున్నాము. జిల్లాలో దివ్యాంగులకు ఈ వికలాంగుల కార్పొరేషన్ ద్వారా ఉచితంగా 57 మంది లబ్దిదారులకు చెవి మిషన్లు, వీల్ చైర్లు, మోటార్ వెహికల్స్, ట్రై సైకిల్స్ మరియు లాప్ టాప్స్ పంపిణి చేయడం జరిగింది. జిల్లాలో మార్చ్ 2025 లో జరిగిన 10 వ పరీక్షలకు 8 వేల 622 మంది విద్యార్థులు హాజరు కాగా 8 వేల 432 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయినారు. ఉత్తీర్ణతా 97.8 శాతం కాగా 159 పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాదించి గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో 7వ స్థానం సాదించడం జరిగింది. జిల్లాలో మార్చి 2025 లో జరిగిన వార్షిక పరీక్షలలో 11 వేల 738 మంది విద్యార్థులకు గాను 7 వేల 390 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారు అని తెలిపారు. మన జిల్లాలో 2024-25 సంవత్సరములో మాతా శిశు ఆరోగ్య కిట్ పథకం ద్వారా ఇప్పటివరకు 13 వేల 67 మంది గర్భిణి స్త్రీలను నమోదు చేయడం జరిగింది ఇందులో 7 వేల 216 గర్భిణి స్త్రీలకు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు చేయడం జరిగింది మరియు ఆయుష్మాన్ ఆరోగ్య క్రేంద్రాలు మరియు బస్తి దవాఖానల ద్వారా 7 లక్షల 23 వేల 581 మంది బయట రోగులకి చికిత్స ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము 9 వ డిసెంబర్ 2023 తేదిన బీ.పి.ఎల్ కుటుంబాలకు మెరుగైన కార్పొరేట్ ఆరోగ్య బీమా సహాయాన్ని “రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం” ద్వారా 5 లక్షల రూ .10 లక్షల వరకు పె%శీ%చడం జరిగింది. ఈ పథకం లో 1 వేయి 672 వ్యాధులకు ఆరోగ్య శ్రీ నెట్ వర్క్ ఆసుపత్రుల ద్వారా చికిత్సలు మరియు శస్త్ర చికిత్సలు అందచేయడం జరుగుతుంది. మన జిల్లాలో గడిచిన ఏడాది కాలంలో 14 వేల 986 మందికి శస్త్ర చికిత్సలకు 40 కోట్ల 52 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది అని, జిల్లాలో 17 మండలాలలో 428 గ్రామపంచాయితీలు 719 గ్రామీణ ఆవాసాలుఈ మరియు 6 మున్సిపాలిటీ లలో 1 లక్ష 56 వేల 147 ఇంటి నల్లాలకు గ్రామీణ నీటి సరఫరా పథక%శీ% ద్వారా త్రాగునీరు సరఫరా జరుగుచున్నది. నీటి ఎద్దడి నివారణ కొరకు జిల్లాలో అన్ని నియోజకవర్గల శాసనసభ్యులు తమ ప్రత్యేక నిధుల( ఎస్ డి ఎఫ్) నుండి నిధులు మరియు డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్( డి ఎం ఎఫ్ టి) నుంచి నిధులు కేటాయించారు. ఈ నిధులతో జిల్లాలో నీటి ఎద్దడి సమస్య రాకుండా తగు చర్యలు తీసుకోవటం జరిగింది. జిల్లాలో మిషన్ భగీరథ పథకం క్రింద మంచి నీరు అందని ఆలేర భువనగిరి నియోజక వర్గం లోని గ్రామాలకు త్రాగు నీరందించుటకు రూ .210 కోట్ల తో పనులను ప్రారంభించాము. జిల్లాలో 6 వేల 771 చేనేత మగ్గాలు మరియు 2 వేల 240 మర మగ్గాలకు జియో ట్యాగింగ్ చేయబడినది. గీత కార్మికుల సంక్షేమ కార్యక్రమములో భాగంగా 2024-25 సంవత్సరములో మరణించిన ముగ్గురు మరియు ఒకరు శాశ్వత వికలాదగులకు, 9 మంది తాత్కాలిక వికలాదగులకు గాను 20 లక్షల 90 వేల రూపాయలు ఎక్స్ గ్రేషియా అందజేయడం జరిగినది. తెలంగాణాకు వన మహొత్సవం కార్యక్రమ%శీ%లో భాగంగా 22 వేల 850 ఈత / ఖర్జూర మొక్కలు నాటడం జరిగింది అని మన రాచకొండ పోలీసులు నేరాల నియంత్రణలో మన రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తున్నారు. నేరాల నియంత్రణకై జిల్లాలో అన్ని గ్రామాలలో, పట్టాణాలలో ముఖ్యమైన కూడళ్ళలో 16 వేల 676 సి.సి కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా ప్రజలలో సాంఘిక దురాచారాలపై అన్ని ముఖ్యమైన ప్రాంతాలలో సాంస్కృతిక ప్రదర్శనలు ఇస్తూ ప్రజలలో సరియైన అవగాహన కల్పిస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో పరిపాలనను ప్రజలకు చేరువగా తీసుకెళ్ళి అభివృద్ధి ఫలాలను ప్రజలందరికి అందేటట్లు చేయడానికి సహకరిస్తున్న గౌరవ ప్రజాప్రతినిధులు, అధికారులు, అనధికారులు, పాత్రికేయులు, బ్యాంకర్లకు మరియు శాంతి భద్రతలు పరిరక్షిస్తున్న పోలీస్ అధికారులకు ఈ సందర్బంగా కృతజ్ఞతలు మరియు విద్యార్థిని విద్యార్థులకు శుభాశీస్సులు తెలియచేస్తూ ఇదే స్ఫూర్తితో అందరము కలిసికట్టుగా పనిచేసి మన జిల్లా సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుదాం.ఆ దిశలో మనమ%శీ%దరం అంకితమై శ్రమిస్తూ. తెలంగాణ రాష్ట్రం లో యాదాద్రి భువనగిరి జిల్లా ను అగ్రగామిగా నిలుపుదాం. విద్యార్థిని , విద్యార్థుల చే చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమలు ప్రజలను ఆకట్టుకున్నాయి. అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లాలో పదవ తరగతి లో అత్యధిక మార్కులు సాధించిన 67 మంది విద్యార్థిని, విద్యార్థులకు నిర్మాణ సంస్థ (సి ఎస్ ఆర్ ) రాజేష్ అనూష, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ నుండి కైలాస్ ల వారి సహకారంతో 67 మందికి సైకిళ్లను బహుమతిగా అందజేయడం జరిగింది. కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తి , అడిషనల్ డి.సి.పి లక్ష్మీ నారాయణ,జెడ్పీ సి. ఈ. ఓ శోభా రాణి, ఏ సి పి రాహుల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబు రావు, ఆర్డీవో కృష్ణా రెడ్డి, డి ఆర్ డి ఓ నాగిరెడ్డి, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, అన్ని శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్ కుమార్ కు నివాళులు



**నర్సంపేట తెలంగాణ సేన :** ఈ రోజు నర్సంపేట పట్టణం లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నర్సంపేట పట్టణానికి చెందిన అమరవీరుడు తొగిటి రాజ్ కుమార్ చారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎలకంటి విజయ్ కుమార్, శ్రీరామోజు మురళి, ఆబోతు రాజు, పంజాల రాజు , శ్రీరామోజు జయ కుమార్, పైండ్ల పవన్ కుమార్, దేశి సాయి పటేల్, కొల్లూరి ప్రశాంత్, మండల కాంతమ్మ, మండల అనిరుధ్, కోమండ్ల గణేష్, తొగిటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాతిపితగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాబుజిని ప్రకటించాలి



**చండూరు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుర్రం బిక్షమయ్య**

**చండూరు తెలంగాణ సేన: :** తెలంగాణ జాతిపితగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాబూజీని ప్రకటించాలని చండూరు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుర్రం బిక్షమయ్య ఆదివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. 2 -6 -25 సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా, ఉదయం 10 గంటలకు చండూరు మార్కండేశ్వర స్వామి దేవాలయం నందు పద్మశాలి ప్రముఖులు, కుల బాంధవులు అందరూ సమావేశం కావలసిందిగా మనవి చేశారు. సమావేశమై ర్యాలీగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాబూజీ విగ్రహం వద్దకు వెళ్లి పూలమాల సమర్పించి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆచార్య కొండా లక్ష్మణ్ బాబుజిని తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని కోరడం జరుగుతుందన్నారు. ఇట్టి సమావేశానికి కుల బాంధవులందరూ తప్పనిసరిగా హాజరవ్వాలని కోరారు.

# వరదరాజస్వామి ఆలయానికి సౌండ్ సిస్టం అందజేసిన రమణారెడ్డి



**తెలంగాణసేన :** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం వరదరాజపురం లో వెలసిన పురాతన ఆలయం శ్రీ వరదరాజస్వామి ఆలయానికి సోమవారం సౌండ్ సిస్టం విరాళంగా అందజేసిన రమణారెడ్డి ఈ సందర్భంగా వరదరాజపురం బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు లక్కాకుల నరేష్ మాట్లాడుతూ వరదరాజస్వామి కరుణాకటాక్షాలతో అందరూ బాగుండాలని కోరుకుంటూ, వరదరాజస్వామి ఆలయానికి దాదాపు 60 వేల రూపాయల విలువగల సౌండ్ సిస్టం అందజేసిన రమణారెడ్డి కుటుంబ సభ్యులకు ఆ స్వామివారి ఆశీర్వాదం ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులు పురుషోత్తమ చార్యులు,నర్సింలు, శ్రీపతి ప్రభాకర్,రమణ తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

**కొత్తగూడ తెలంగాణ సేన :** కొత్తగూడ మండల పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేణు యాదవ్ మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా పోరాటాలు చేసి, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా స్వరాష్ట్ర సాధన కోసం ఎందరో వీరులు ఉద్యమం చేసిన చరిత్ర తెలంగాణ మట్టికి ఉందని అన్నారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఈసం సాయి కిరణ్, అధికార ప్రతినిధి బానోత్ నెహ్రూ నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు ధనసరి శ్రీరాములు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సల్లూరి సారంగపాణి, మైనార్టీ సెల్ అధ్యక్షులు యాకుబ్ పాషా,మాజీ ఎంపీటీసీ మోకాళ్ళ వెంకటేష్. మాజీ సర్పంచ్ బానోత్ వీరన్న, గుంజేడు ముసలమ్మ ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ వాసం వెంకన్న, కొత్తగూడ గ్రామ పార్టీ అధ్యక్షులు దారం సమ్మయ్య, పార్టీ సీనియర్ నాయకులు కాసర్ల సాంబయ్య,తేజవత్ మురళి నాయక్, అజ్మీర రాజన్న నాయక్, జిమ్మిడి శ్రీనివాస్, పస్తం ఎల్లయ్య, పినబోయిన అశోక్, బొల్లు శ్రీను,తదితరులు పాలుగోన్నారు.

# అమ్మా తెలంగాణమా.. తల్లి సోనియామ్మ నీకు వందనం

**టీపీసీసీ కోర్డినేటర్ కొప్పుల మధు**



**కొత్తూరు, తెలంగాణసేన :** మిడ్జిల్ మండలం కొత్తూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రైతు వేదిక దగ్గర జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ కోఆర్డినేటర్ కొప్పులమధు మాట్లాడుతూ సబ్బండా వర్గాల పోరాటం, అమరవీరుల త్యాగంఫలం అరవైఏళ్ల తెలంగాణ ప్రజల కల సాకారం ఐనరోజని తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ప్రధాత తల్లి సోనియమ్మకు ఉద్యమ కారుడిగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని. రాష్ట్రములో రైతన్నల ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నల అభివృద్ధికి అండగా రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా కొత్తూరు రైతు వేదికకు వీసి యూనిట్ పరికరాలను ప్రజాప్రభుత్వం పంపిణి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏఇఓ శివప్రసాద్, గ్రామ కార్యదర్శి లాలునాయక్,మాజీ జడ్పీటీసీ శశిరేఖ బాలూ, గ్రామ మాజీ సర్పంచ్ రాధికప్రతాప్ రెడ్డి, గ్రామ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ సత్యం గుప్తా, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షుడు కావలి రాములు,యూత్ కాంగ్రెస్ నాయకులు అభిలాష్ రెడ్డి, గ్రామ రైతు సంఘం అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, గ్రామ విఆర్ఐ గణేష్,దుందుబీ పార్మర్స్ ఎఫ్‌టిఓ చైర్మన్ పర్మాటి రాములు, సీఈఓ నరేష్, గ్రామ రైతులు యువరైతులు ఉన్నారు

# ట్రైబల్ జర్నలిస్టు రాష్ట్రంలో ఎన్నికైన జర్నలిస్టులకు సన్మానం



**కొత్తగూడ గంగారం**

**తెలంగాణ సేన.:** ట్రైబల్ జర్నలిస్ట్ అధ్వర్యం లో జరిగిన రాష్ట్ర మహా సభ లో రాష్ట్రా ఉపాధ్యక్షులు గా ఎన్నికైన బుర్కా యాదగిరి కి మరియు రాష్ట్ర కార్య వర్గ సభ్యునిగా ఎన్నికైన తాటి సుదర్శన్ లకు కొత్తగూడ టియుడబ్ల్యుజె మండల కమిటీ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు

# బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు



**కొత్తగూడ తెలంగాణ సేన :** కొత్తగూడ మండల పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేణు యాదవ్ మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా పోరాటాలు చేసి, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా స్వరాష్ట్ర సాధన కోసం ఎందరో వీరులు ఉద్యమం చేసిన చరిత్ర తెలంగాణ మట్టికి ఉందని అన్నారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఈసం సాయి కిరణ్, అధికార ప్రతినిధి బానోత్ నెహ్రూ నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు ధనసరి శ్రీరాములు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సల్లూరి సారంగపాణి, మైనార్టీ సెల్ అధ్యక్షులు యాకుబ్ పాషా,మాజీ ఎంపీటీసీ మోకాళ్ళ వెంకటేష్. మాజీ సర్పంచ్ బానోత్ వీరన్న, గుంజేడు ముసలమ్మ ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ వాసం వెంకన్న, కొత్తగూడ గ్రామ పార్టీ అధ్యక్షులు దారం సమ్మయ్య, పార్టీ సీనియర్ నాయకులు కాసర్ల సాంబయ్య,తేజవత్ మురళి నాయక్, అజ్మీర రాజన్న నాయక్, జిమ్మిడి శ్రీనివాస్, పస్తం ఎల్లయ్య, పినబోయిన అశోక్, బొల్లు శ్రీను,తదితరులు పాలుగోన్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
మంగళవారం 03 - 06 - 2025

# ఈ డ్రింక్స్ తాగితే లివర్ కు మస్తు రిలీఫ్ వస్తుంది..! సూపర్ గా పని చేస్తుంది..!



లివర్ శరీరంలో హానికర పదార్థాలను బయటకు పంపే ప్రధాన అవయవం. అయితే అది బాగా పనిచేయాలంటే కొన్ని సహజమైన డ్రింక్ లను రోజూ తీసుకోవడం అవసరం. ఇవి కాలేయాన్ని శుభ్రపరిచి ఆరోగ్యంగా ఉంచే విధంగా సహాయపడతాయి. ఇప్పుడు అలాంటి ఉత్తమమైన డ్రింక్ ల గురించి తెలుసుకుందాం. మన శరీరంలో ముఖ్యమైన అవయవాల్లో లివర్ ఒకటి. ఇది శరీరంలో ఉన్న హానికరమైన విష పదార్థాలను బయటకు పంపించే క్రమంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తుంది. అయితే జీవనశైలి, ఆహారం, కాలుష్యం వల్ల లివర్ సరిగా పనిచేయకపోతే ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయి. అలాంటప్పుడు ఈ సహజ డ్రింక్ లను కొన్ని రోజులు ఉపయోగించి కాలేయాన్ని శుభ్రపరచుకోవచ్చు.ప్రతి ఉదయం లేవగానే ఖాళీ కడుపుతో ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో సగం నిమ్మకాయ రసం కలిపి తాగండి. ఇది కాలేయాన్ని శుభ్రపరిచే ప్రక్రియను వేగవంతం చేస్తుంది. కేవలం మూడు రోజుల్లోనే మీరు తేలికపాటు అనుభూతి పొందుతారు. రోజూ తాజా బీట్రూట్ రసం తాగటం వల్ల లివర్ ఆరోగ్యంగా మారుతుంది. ఇందులో ఉన్న బెటలైన్స్ అనే రసాయనాలు శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తూ కాలేయ కణాలను నయం చేస్తాయి. కొత్త కణాల ఏర్పాటుకు తోడ్పడతాయి. గోరువెచ్చని నీటిలో అర టీ స్పూన్ అల్లం రసం, ఒక స్పూన్ తేనె కలిపి తాగితే.. ఇది శరీరంలోని జీర్ణవ్యవస్థను బలోపేతం చేస్తుంది. అలాగే కాలేయంపై ఉన్న ఒత్తిడిని తగ్గించి దాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. రోజుకి రెండు నుంచి మూడు కప్పుల గ్రీన్ టీ తాగడం ద్వారా లివర్ లో ఉన్న కొవ్వును తగ్గించవచ్చు. దీనిలోని కాటెచిన్స్ అనే యాంటీఆక్సిడెంట్లు కాలేయ పనితీరును మెరుగుపరుస్తాయి. గోరువెచ్చని పాలలో అర టీ స్పూన్ పసుపు పొడి, చిటికెడు నల్ల మిరియాల పొడి కలిపి తాగండి. పసుపులో ఉండే కర్కుమిన్ అనే పదార్థం కాలేయాన్ని శుభ్రపరచడంలో అద్భుతంగా సహాయపడుతుంది. ఒక గ్లాసు నీటిలో 1 లేదా 2 టేబుల్ స్పూన్లు యాపిల్ సైడర్ వెనిగర్ కలిపి ఉదయం తాగడం వల్ల బైల్ ఉత్పత్తి పెరిగి లివర్ డిటాక్స్ ప్రక్రియ వేగవంతం అవుతుంది. క్యారెట్, బీట్రూట్, ఆకుకూరల మిశ్రమంతో చేసిన వెజిటబుల్ జ్యూస్ నిత్యం తాగడం వల్ల కాలేయానికి అవసరమైన పోషకాలు అందుతాయి. ఇవి శరీరానికి డిటాక్స్ చేయడంలో సహాయపడతాయి. డాండెలియన్ రూట్.. ఈ చెట్టు వేరు నుంచి తయారయ్యే టీ బైల్ స్రవణాన్ని ప్రోత్సహిస్తుంది. ఇది కాలేయంలోని విషపదార్థాలను తొలగించడంలో కీలకంగా పని చేస్తుంది. రోజుకి 2-3 కప్పులు తాగవచ్చు. క్రాన్బెర్రీలలో పుష్కలంగా ఉండే యాంటీఆక్సిడెంట్లు కాలేయాన్ని రిపేర్ చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. ఒక గ్లాసులో 75 శాతం నీరు, 25 శాతం క్రాన్బెర్రీ రసం కలిపి తాగడం ఉత్తమం. మిల్క్ థిస్టిల్ అనే మూలిక టీ రూపంలో తీసుకుంటే కాలేయ కణాలను రక్షించడమే కాకుండా.. అవి తిరిగి పునరుత్పత్తి కావడాన్ని ప్రోత్సహిస్తుంది. రోజుకు ఒకటి లేదా రెండు కప్పులు తాగవచ్చు.ఈ డ్రింక్ లు కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. అయితే ఏవైనా తీవ్రమైన లివర్ సమస్యలు ఉంటే తప్పకుండా వైద్యుడి సలహా తీసుకోవాలి.

# కేవలం 20 నిమిషాలు.. దమ్ము కొట్టకుంటే మీ ఒంట్లో ఏం జరుగుతుందో తెలుసా?



నేటి యువతకు ధూమపానం ఆకర్షణీయంగా కనిపిస్తుంది. అయితే పొగాకు మానేయడం వల్ల మన ఆరోగ్యం ఎలా మెరుగుపడుతుందో తాజా పరిశోధనల్లో తేలింది. 20 నిమిషాలు పొగాకు మానేయడం వల్ల 20 సంవత్సరాల ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక మరణాలు..ఆరోగ్యాన్ని గుల్ల చేసే కారకాల్లో పొగాకు ముందు వరుసలో ఉంటుంది. దీని వినియోగం మొత్తం ఆరోగ్యానికి హానికరం అని మనందరికీ తెలిసినప్పటికీ.. జీవనశైలిలో వీటి వినియోగాన్ని దూరం చేయడం చాలా మందికి కష్టంగా ఉంటుంది. ముఖ్యంగా యువతకు ధూమపానం ఆకర్షణీయంగా కనిపిస్తుంది. అయితే పొగాకు మానేయడం వల్ల మన ఆరోగ్యం ఎలా మెరుగుపడుతుందో తాజా పరిశోధనల్లో తేలింది. 20 నిమిషాలు పొగాకు మానేయడం వల్ల 20 సంవత్సరాల ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక మరణాలు పొగాకు వాడకం వల్లే సంభవిస్తున్నాయి. నిజానికి, ధూమపానం మానేయాలని నిర్ణయించుకున్న క్షణమే శరీరం నిమిషాల్లోనే నయం కావడం ప్రారంభిస్తుంది. మళ్లీ జీవితంలో పొగాకు ముట్టుకోకుండే శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. 20 నిమిషాలు, 12 గంటలు, 9 నెలలు, 10 సంవత్సరాలు, 20 సంవత్సరాల తర్వాత.. ఇలా ఏ స్థాయిలో ధూమపానం మానేయడం వల్ల మన ఆరోగ్యం ఎలా మెరుగుపడుతుందో కూడా నిపుణులు చెబుతున్నారు. మన శరీరంలో కలిగించే మార్పులు భవిష్యత్తులో ధూమపానం మానేయడానికి మనల్ని ప్రోత్సహిస్తాయి. ధూమపానం మానేసిన 20 నిమిషాల్లోనే, హృదయ స్పందన రేటు, రక్తపోటు ఆరోగ్యకరమైన స్థాయికి చేరుకోవడం ప్రారంభమవుతుంది. రక్త ప్రసరణ మెరుగుపడటం ప్రారంభమవుతుంది. సిగరెట్ పొగలో కనిపించే కార్బన్ మోనాక్సైడ్ అనే హానికరమైన వాయువు, ధూమపానం మానేసిన 12 గంటల తర్వాత రక్తప్రవాహంలోకి వెళ్లడం ప్రారంభిస్తుంది. శరీరంలో ఆక్సిజన్ స్థాయి సాధారణ స్థితికి వస్తుంది. గుండె, ఊపిరితిత్తులపై భారాన్ని తగ్గిస్తుంది. అదే ధూమపానం మానేస్తే.. 24 గంటల తర్వాత గుండెపోటు ప్రమాదం తగ్గడం ప్రారంభమవుతుంది. పొగాకు ద్వారా ప్రవేశించే విష పదార్థాలను శరీరం స్వయంగా శుభ్రపరుస్తుంది. ధూమపానం మానేసిన 48 గంటల తర్వాత నరాల చివరలు పునరుత్పత్తి చెందడం ప్రారంభిస్తాయి. దీని వలన రుచి, వాసన తెలిపే ఇంద్రియాలు మెరుగుపడతాయి. ఈ సమయానికి నికోటిన్ అంతా శరీరం నుంచి బయటకు వెళ్లిపోతుంది. ధూమపానం మానేసిన 1 నుంచి 3 నెలల తర్వాత ఊపిరితిత్తుల పనితీరు గణనీయంగా మెరుగుపడటం ప్రారంభమవుతుంది. శ్వాస తీసుకోవడం సులభం అవుతుంది. శారీరక శక్తి పెరుగుతుంది. రక్త ప్రసరణ స్థిరీకరించబడుతుంది. ఊపిరితిత్తుల సామర్థ్యం పెరుగుతుంది. ఊపిరితిత్తులలో సిలియా అని పిలువబడే చిన్న వెంట్రుకల లాంటి నిర్మాణాలు ఉంటాయి. ఇవి ధూమపానం మానేసిన 9 నెలల తర్వాత తిరిగి పెరగడం, సరిగ్గా పనిచేయడం ప్రారంభిస్తాయి. ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడతాయి. తద్వారా దగ్గు, శ్వాసకోశ వ్యాధులను తగ్గిస్తుంది. ధూమపానం మానేసిన ఏడాది తర్వాత, ధూమపానం చేసేవారితో పోలిస్తే గుండె జబ్బులు వచ్చే ప్రమాదం సగానికి తగ్గుతుంది. గుండె, రక్త నాళాలు, ఊపిరితిత్తులు తమను తాము మరమ్మతు చేసుకుంటూనే ఉంటాయి. 5 ఏళ్ల తర్వాత పక్షవాతం వచ్చే ప్రమాదం గణనీయంగా తగ్గుతుంది. నోరు, గొంతు, అన్నవాహిక, మూత్రాశయం క్యాన్సర్ల ప్రమాదాలు కూడా బాగా తగ్గుతాయి. ధూమపానం మానేసిన పదేళ్ల తర్వాత ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో చనిపోయే ప్రమాదం సగానికి సగం తగ్గుతుంది. స్వరపేటిక, క్లోమ క్యాన్సర్ వచ్చే అవకాశాలు తగ్గుతాయి. ధూమపానం మానేసిన 15 నుంచి 20 సంవత్సరాల తర్వాత కరోనరీ హార్ట్ డిసీజ్ ప్రమాదం సాధారణ స్థితికి చేరుతుంది. స్ట్రోక్, అనేక రకాల క్యాన్సర్ల దీర్ఘకాలిక ప్రమాదాలు తగ్గుముఖం పడతాయి.

# ఆరోగ్యానికి ఏది మంచిది..? నిపుణులు ఏం చెబుతున్నారు..?



ఆహార పదార్థాలకు తీపి రుచి రావాలంటే చాలా మంది బెల్లం లేదా పంచదారను వాడుతుంటారు. అయితే ఆరోగ్యపరంగా ఈ రెండింటిలో ఏది మంచిదో తెలుసుకోవడం అవసరం. ఎందుకంటే ప్రస్తుత కాలంలో మనం తినే తీపి పదార్థాల ప్రభావం మన ఆరోగ్యంపై తీవ్రంగా పడుతోంది. బెల్లాన్ని తక్కువ స్థాయిలో మాత్రమే ప్రాసెస్ చేస్తారు. అది సహజ స్వరూపంలోనే ఎక్కువగా ఉంటుంది. ఇక పంచదార విషయానికి వస్తే.. అది పూర్తిగా రిఫైన్ చేయబడిన పదార్థం. దీని తయారీలో ఉండే సహజ పోషకాలు పూర్తిగా పోతాయి. అందువల్ల ఇది శరీరానికి ఏ ప్రయోజనమూ ఇవ్వదు.. కేవలం తీపి మాత్రమే అందిస్తుంది. బెల్లంలో మన ఆరోగ్యానికి అవసరమైన ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలు లభిస్తాయి. ఇవి శరీరంలో రక్తహీనతను తగ్గించడంలో, ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. మరోవైపు పంచదారలో మాత్రం గ్లూకోజ్ తప్ప వేరే పోషకాలు ఉండవు. బెల్లం సహజమైన లాక్సేటివ్ లా పని చేస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో తోడ్పడుతుంది. మలబద్ధకాన్ని నివారించడంలో సహాయపడుతుంది. ముఖ్యంగా పాత బెల్లం శరీరానికి ఇంకా మెరుగైన ఫలితాలను అందించగలదు. బెల్లంలో ఉండే ఐరన్, మన శరీరంలోని హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచడంలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. రక్తహీనతతో బాధపడే వారికి ఇది మంచి సహాయకారి. బెల్లం తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న ఆహార పదార్థం. అంటే దీన్ని తీసుకున్న తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగవు. ఇది మధుమేహ వ్యాధి ఉన్నవారికి మంచిది. ఇక పంచదార విషయానికి వస్తే.. దాని గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా ఎక్కువగా ఉంటుంది. తినగానే రక్తంలో షుగర్ స్థాయిలు ఒక్కసారిగా పెరిగిపోతాయి. ఇది ఆరోగ్యానికి ముప్పుగా మారుతుంది ప్రస్తుత కాలంలో మనం తినే రిఫైన్డ్ పంచదారతో తయారైన పదార్థాల వాడకం పెరగడం వల్లే షుగర్, బరువు పెరగడం, గుండె సమస్యలు వంటి వ్యాధులు పెరుగుతున్నాయి. దీని వల్ల ఆరోగ్యంపై చెడు ప్రభావాలు ఎక్కువవుతున్నాయి. తీపి రుచి కోసం పంచదారకు బదులుగా బెల్లాన్ని వాడటం ఆరోగ్యానికి చాలా మేలైన ఎంపిక. బెల్లం సహజంగా తయారవుతూ.. శరీరానికి అవసరమైన పోషకాలు అందిస్తుంది. కాబట్టి రోజువారీ ఆహారంలో బెల్లాన్ని సరైన విధంగా వినియోగిస్తే ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవడంలో సహాయపడుతుంది.

# సన్నబడాలని ఉందా? ఈ సంప్రదాయ పిండితో బరువు తగ్గడం ఎంత ఈజీనో



శరీర బరువు అదుపులో ఉంచుకోవాలని ఆశించేవారికి శుభవార్త! మన సంప్రదాయ భారతీయ ఆహారంలో ఒక అద్భుతమైన పోషకాహారం ఉంది. అదే సత్తు. కేవలం రుచిలో గొప్పదైన ఈ ఆహారం, బరువు తగ్గడానికి కూడా అద్భుతంగా పనిచేస్తుంది. ప్రొటీన్లు, పీచు పదార్థాలు పుష్కలంగా ఉండే సత్తు, మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచుతూనే బరువును నియంత్రించడంలో ఎలా సాయపడుతుందో ఇప్పుడు చూద్దాం. సత్తు, శనగలు లేదా ఇతర పప్పులను ఎండబెట్టి, వేయించి, మెత్తగా చేసిన పిండి. ఇది ప్రొటీన్, ఫైబర్, ఐరన్, కాల్షియం, మెగ్నీషియం వంటి పోషకాలతో నిండిన సంప్రదాయ భారతీయ సూపర్‌ఫుడ్. బరువు తగ్గాలనుకునేవారికి సత్తు గొప్ప ఎంపిక. ఇది త్వరగా కడుపు నింపుతుంది, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. దీనితో అనవసరమైన చిరుతిళ్లు తగ్గించుకోవచ్చు, బరువు తగ్గించే ఆహారంలో ఇది ఉత్తమమైనది.

**అధిక ప్రొటీన్:**

సత్తులో ఉండే ప్రొటీన్ కండరాల నిర్మాణానికి సాయపడుతుంది, ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచుతుంది. దీంతో అనవసరంగా తినడం తగ్గుతుంది, బరువు తగ్గడానికి ఇది కీలకం.

**ఫైబర్ పుష్కలం:**

సత్తులో గల ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, కడుపు ఉబ్బరం, మలబద్ధకం నివారిస్తుంది. ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థ పోషకాలను సరిగా గ్రహిస్తుంది, జీవక్రియ మందగించడం వల్ల వచ్చే బరువు పెరుగుదలను అడ్డుకుంటుంది.

**జీవక్రియను పెంచుతుంది:**

ఐరన్, మెగ్నీషియం, కాల్షియం లాంటి ముఖ్యమైన పోషకాలు సత్తులో ఉంటాయి. ఇవి జీవక్రియ ప్రక్రియలకు మద్దతు ఇస్తాయి. జీవక్రియ పెరిగితే క్యాలరీలు సమర్థంగా ఖర్చవుతాయి, వేగంగా బరువు తగ్గవచ్చు.

**రక్తంలో చక్కెర నియంత్రణ:**

సత్తుకు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంది. అంటే ఇది శక్తిని నెమ్మదిగా విడుదల చేస్తుంది, రక్తంలో చక్కెర అకస్మాత్తుగా పెరగడాన్ని, తగ్గడాన్ని నివారిస్తుంది. స్థిరమైన రక్తంలో చక్కెర ఆకలి బాధలను నియంత్రిస్తుంది, ఎక్కువగా తినే ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**శరీర శుద్ధికి సాయం:**

సత్తు సహజమైన డిటాక్సిఫైయర్‌గా పనిచేస్తుంది, శరీరం నుండి విష పదార్థాలను బయటకు పంపుతుంది. శుభ్రమైన వ్యవస్థ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, జీవక్రియను పెంచుతుంది, వ్యర్థాలను సమర్థంగా తొలగించడం ద్వారా బరువు తగ్గడానికి సాయపడుతుంది.

**తక్కువ క్యాలరీలతో శక్తి:**

అధిక క్యాలరీల ప్రాసెస్ చేసిన ఆహారాలకు భిన్నంగా, సత్తు సహజమైన శక్తి బూస్టర్. ఇది అనవసరమైన కొవ్వులు, చక్కెరలు లేకుండా నిరంతర శక్తిని అందిస్తుంది. బరువు తగ్గాలనుకునే వారికి వ్యాయామానికి ముందు లేదా తర్వాత ఇది అద్భుతమైన పానీయం.

**బరువు తగ్గడానికి సత్తును ఐదు మార్గాల్లో తినవచ్చు:**

**సత్తు పానీయం:**

రెండు చెంచాల సత్తును ఒక గ్లాసు నీరు, చిటికెడు ఉప్పు, నిమ్మరసం కలుపాలి. ఈ పానీయం తక్కువ క్యాలరీలతో, ప్రొటీన్‌తో నిండి ఉంటుంది, గంటల తరబడి కడుపు నిండుగా ఉంచుతుంది. ఉదయం దీనిని తాగడం వల్ల జీవక్రియ నియంత్రణలో ఉంటుంది, రోజు మొత్తం ఆకలి తగ్గుతుంది.

**సత్తు మజ్జిగ:**

సత్తును మజ్జిగ, జీలకర్ర పొడి, నల్ల ఉప్పుతో కలిపి తాగాలి. ఇది ప్రొటీన్ నిండిన, జీర్ణక్రియకు అనుకూలమైన పానీయం. మజ్జిగ జీర్ణక్రియకు, గట్ ఆరోగ్యానికి సాయపడుతుంది, సత్తు ప్రొటీన్, ఫైబర్ అందిస్తుంది. సత్తు రోటీ లేదా పరాటా: సత్తును గోధుమ పిండితో కలిపి పోషకమైన రోటీ లేదా పరాటా చేయాలి. ఈ కలయిక నిరంతర శక్తిని అందిస్తుంది, ఆకలి బాధలను తగ్గిస్తుంది, ఎక్కువగా తినకుండా చేస్తుంది.

**సత్తు లడ్డూ:**

**సత్తును బెల్లం, కొద్దిగా నెయ్యి కలిపి లడ్డూలు చేయాలి. ఈ ఆరోగ్యకరమైన శక్తి లడ్డూలు తీపి కోరికలను తీరుస్తాయి, బరువు పెరగకుండా చూస్తాయి. చక్కెర చిరుతిళ్లకు ఇది మంచి ప్రత్యామ్నాయం.**

**సత్తు చిల్లా:**

సత్తు, తరిగిన కూరగాయలు, మసాలా దినుసులతో పిండి కలిపి పాన్‌కేక్‌లా కాల్చాలి. ఈ ప్రొటీన్ అధికంగా ఉండే వంటకం తేలికైనది, కడుపు నింపేది. ఇది ముఖ్యమైన పోషకాలను అందిస్తూ క్యాలరీల తీసుకోవడాన్ని నియంత్రిస్తుంది. ఈ వివిధ రూపాల్లో సత్తును రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా బరువు తగ్గించవచ్చు, అదే సమయంలో సరైన పోషణను, శక్తిని పొందవచ్చు.

# వంట రుచిని పెంచే ఆరోగ్య నిధి చింతపండు ప్రయోజనాలు తెలిస్తే అస్సలు విడిచిపెట్టరు







చింతపండును రోజువారీ వంటలలో ఉపయోగిస్తే దాని నుండి మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు అంటున్నారు పోషకాహార నిపుణులు. చింతపండులో విటమిన్ సి, విటమిన్ బి, పొటాషియం, మెగ్నీషియం, ఐరన్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. చింతపండును రోజూ తినడం ద్వారా, అనేక ప్రాణాంతక వ్యాధుల నుండి మనల్ని మనం రక్షించుకోవచ్చు అంటున్నారు నిపుణులు. అదేలాగో ఇక్కడ తెలుసుకుందాం.. ఫైబర్ అధికంగా ఉండే చింతపండు తీసుకోవడం వల్ల శరీర జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. చింతపండు మంచి ప్రేగు కదలికను ప్రోత్సహిస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. అధిక బరువు ఉన్నవాళ్లు చింతపండును తీసుకోవడం వల్ల బరువు కంట్రోల్లో ఉంటుంది. ఊబకాయం సమస్యతో బాధపడేవారు చింతపండు తీసుకుంటే మంచిది. ఫైబర్ అధికంగా ఉండే చింతపండు తీసుకోవడం వల్ల శరీర జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. చింతపండు మంచి ప్రేగు కదలికను ప్రోత్సహిస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. అధిక బరువు ఉన్నవాళ్లు చింతపండును తీసుకోవడం వల్ల బరువు కంట్రోల్లో ఉంటుంది. ఊబకాయం సమస్యతో బాధపడేవారు చింతపండు తీసుకుంటే మంచిది.

1 / 5

చింతపండు శరీరం గ్లూకోజ్ వినియోగాన్ని పెంచడమే కాకుండా రక్తంలో చక్కెర స్థాయిలను కూడా నియంత్రిస్తుంది. గుండె సమస్యల్ని పోగొట్టడానికి చింతపండు బాగా పనిచేస్తుంది. చింతపండు చెడు కొలెస్ట్రాల్‌ను కరిగిస్తుంది. చింతపండు తింటే శరీరంలో మంచి కొలెస్ట్రాల్‌ను పెరుగుతుంది. దీంతో గుండె సమస్యలు రావు. చింతపండు శరీరం గ్లూకోజ్ వినియోగాన్ని పెంచడమే కాకుండా రక్తంలో చక్కెర స్థాయిలను కూడా నియంత్రిస్తుంది. గుండె సమస్యల్ని పోగొట్టడానికి చింతపండు బాగా పనిచేస్తుంది. చింతపండు చెడు కొలెస్ట్రాల్‌ను కరిగిస్తుంది. చింతపండు తింటే శరీరంలో మంచి కొలెస్ట్రాల్‌ను పెరుగుతుంది. దీంతో గుండె సమస్యలు రావు.





2 / 5

షుగర్ ఉన్న వాళ్లు చింతపండు తీసుకుంటే మంచిది. షుగర్ ఉన్న వాళ్ళు చింతపండు తీసుకోవడంతో ఇన్సులిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్ అవుతాయి. చింతపండును తీసుకోవడం వల్ల చర్మం హైడ్రేట్‌గా ఉంటుంది. పొడి చర్మం సమస్య దరి చేరదు. చర్మం పగలడం వంటి సమస్యలు రావుషుగర్ ఉన్న వాళ్లు చింతపండు తీసుకుంటే మంచిది. షుగర్ ఉన్న వాళ్ళు చింతపండు తీసుకోవడంతో ఇన్సులిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్ అవుతాయి. చింతపండును తీసుకోవడం వల్ల చర్మం హైడ్రేట్‌గా ఉంటుంది. పొడి చర్మం సమస్య దరి చేరదు. చర్మం పగలడం వంటి సమస్యలు రావు.

3 / 5

జీర్ణక్రియను మెరుగుపరచడానికి చింతపండు అద్భుతంగా పనిచేస్తుంది. చింతపండులో పొటాషియంతో పాటుగా పాలీఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్ కూడా సమృద్ధిగా ఉంటాయి. చింతపండులో యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వలన కలిగే నష్టాన్ని తగ్గించగలవు. చింతపండును తీసుకోవడం వల్ల ఆకలి కంట్రోల్ అవుతుంది. జీర్ణక్రియను మెరుగుపరచడానికి చింతపండు అద్భుతంగా పనిచేస్తుంది. చింతపండులో పొటాషియంతో పాటుగా పాలీఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్ కూడా సమృద్ధిగా ఉంటాయి. చింతపండులో యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వలన కలిగే నష్టాన్ని తగ్గించగలవు. చింతపండును తీసుకోవడం వల్ల ఆకలి కంట్రోల్ అవుతుంది.

4 / 5

చింతపండులో యాంటీ ఇన్ఫ్లమెటరీ గుణాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి వాపు, మంటను తగ్గించడానికి ఉపయోగపడతాయి. చింతపండు తింటే ఆర్థరైటిస్ లాంటి సమస్యలను కూడా తగ్గుతాయి. చింతపండును తీసుకోవడం వలన రోగ నిరోధకశక్తి కూడా పెరుగుతుంది. వివిధ రకాల అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండొచ్చు. ఆరోగ్యం బాగుంటుంది. చింతపండులో యాంటీ ఇన్ఫ్లమెటరీ గుణాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి వాపు, మంటను తగ్గించడానికి ఉపయోగపడతాయి. చింతపండు తింటే ఆర్థరైటిస్ లాంటి సమస్యలను కూడా తగ్గుతాయి. చింతపండును తీసుకోవడం వలన రోగ నిరోధకశక్తి కూడా పెరుగుతుంది. వివిధ రకాల అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండొచ్చు. ఆరోగ్యం బాగుంటుంది.

# పాలలో లవంగాల పొడి కలిపి తాగితే ఎన్ని లాభాలో తెలుసా..?



ప్రాచీన ఆయుర్వేద శాస్త్రంలో లవంగానికి ప్రత్యేక స్థానం ఉంది. దీని వాసనతో పాటు ఆరోగ్యానికి ఇచ్చే మేలు వల్ల ఇది మన జీవితంలో భాగమైంది. లవంగాలను పొడి చేసి పాలలో కలిపి తాగితే ఇది సాధారణ పానీయంగా కాకుండా శరీరానికి ఎన్నో రకాల లాభాలను అందించే ఔషధంగా మారుతుంది. లవంగాల్లో ప్రోటీన్, ఐరన్, కాల్షియం, కార్బోహైడ్రేట్లు వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి తగినంత శక్తిని అందించి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. పాలతో కలిపిన లవంగాల పొడి ఈ పోషకాలను శరీరానికి త్వరగా అందజేసే శక్తిని కలిగి ఉంటుంది. లవంగాన్ని పాలలో కలిపినప్పుడు.. అందులో కార్మినేటివ్, స్టిమ్యులెంట్ లక్షణాలు బలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని రక్తప్రసరణను మెరుగుపరచడమే కాకుండా.. రక్తపోటును కూడా నియంత్రించడంలో సహాయపడతాయి. అధిక బీపీ సమస్య ఉన్నవారు ఈ పానీయం రోజూ తాగితే క్రమంగా ఆ సమస్యలో ఉపశమనం కనిపించవచ్చు. ఏకధాటిగా పని చేసి అలసటకు లోనయ్యే వారు లేదా శారీరక శక్తి తగ్గినట్లు అనిపిస్తే లవంగాల పొడి కలిపిన పాలు తాగడం వల్ల తక్షణ శక్తిని అందుకోవచ్చు. ఈ మిశ్రమం శరీరంలోని బద్ధకాన్ని పోగొట్టి చురుకుదనాన్ని పెంపొందించగలదు. ముఖ్యంగా ఉదయాన్నే లేదా రాత్రి నిద్రకు ముందు తాగితే మంచి ఫలితం కనిపిస్తుంది. లవంగాల్లో ఉండే యాంటీఆక్సిడెంట్లు, మెటబాలిజాన్ని వేగంగా నడిపించే గుణాలు.. శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో సహాయపడతాయి. ఫలితంగా బరువు తగ్గాలనుకునే వారికి ఇది సహాయకారిగా మారుతుంది. ఆహారం సరైన రీతిలో జీర్ణమవడానికి ఇది దోహదం చేస్తుంది. పేగుల వ్యవస్థను శుభ్రపరచడం, హానికరమైన బ్యాక్టీరియా చేరకుండా చూడడం లవంగాల ముఖ్యమైన లక్షణాల్లో ఒకటి. పాలతో కలిపిన లవంగాల పొడి మిశ్రమం గ్యాస్ సమస్యలు, కడుపులో గందరగోళాలు, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గించగలదు. దీని వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా పనిచేస్తుంది. ఇంకా లవంగ పాలను నిత్యం తాగడం వల్ల ఎముకలు, దంతాలు బలంగా మారతాయి. ముఖ్యంగా వయస్సుతో వచ్చే ఎముకల బలహీనత, బోలు ఎముకల వ్యాధిని తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. ఇందులోని కాల్షియం, ఫాస్ఫరస్, మాంగనీస్ వంటి ఖనిజాలు ఎముకల పటుత్వాన్ని పెంపొందిస్తాయి. సాధారణంగా మనం లవంగాన్ని వంటలలో రుచి కోసం ఉపయోగిస్తుంటాము. కానీ దీన్ని పొడిగా తయారు చేసి పాలలో కలిపి తీసుకోవడం వల్ల శరీరానికి చాలా విలువైన ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ఇది సహజసిద్ధమైన రోగనిరోధక శక్తిని పెంచే ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. అందువల్ల ఈ డ్రింక్ రోజువారీ ఆహారంలో భాగంగా తీసుకుంటే శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుంది. అయితే అధిక మోతాదులో తీసుకోకూడదు. మితంగా మాత్రమే తీసుకోవాలి.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
మంగళవారం 03 - 06 - 2025

## భారత్‌కు పాశుపతాస్త్రాన్ని అందించిన రష్యా..

# పాక్-చైనా వెన్నులో మొదలైన వణుకు..!



ఆపరేషన్ సిందూర్ తర్వాత భారతదేశం-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత పెరిగింది. ఈ నేపథ్యంలోనే ఐదవ తరం యుద్ధ విమానాల గురించి చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో, రష్యా మరోసారి ఐదవ తరం ఫైటర్ జెట్ ఎగుమతి వేరియంట్‌ను భారతదేశానికి అందించింది. ఈ ప్రతిపాదన భారతీయ వ్యవస్థల స్థానికీకరణ, ఏకీకరణకు ఎంతగానో ఉపయోగపడనుంది.ఆపరేషన్ సిందూర్ తర్వాత భారతదేశం-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత పెరిగింది. ఈ నేపథ్యంలోనే ఐదవ తరం యుద్ధ విమానాల గురించి చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో, రష్యా మరోసారి ఐదవ తరం %ూబ-57జు% ఫైటర్ జెట్ ఎగుమతి వేరియంట్‌ను భారతదేశానికి అందించింది. ఈ ప్రతిపాదన భారతీయ వ్యవస్థల స్థానికీకరణ, ఏకీకరణకు ఎంతగానో ఉపయోగపడనుంది. భారతదేశ సూపర్-30 జెట్ కోసం ప్రణాళిక చేసిన కీలక సాంకేతికతలను కలిగి ఉంటుంది. వాటిలో -ఆధారిత రాడార్, భారతదేశం అభివృద్ధి చేసిన మిషన్ కంప్యూటర్ ఉన్నాయి. ఈ చర్య సూపర్-30 ప్రోగ్రామ్‌తో సారూప్యతను కలిగి ఉంది,. భారత వైమానిక దళం ని దేశీయంగా అభివృద్ధి చేసిన ఎయిర్-టు-ఎయిర్, ఎయిర్-టు-సర్ఫేస్ ఆయుధ వ్యవస్థలతో సన్నద్ధం చేయడానికి వీలు కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది రక్షణ తయారీలో భారతదేశం స్వావలంబన దిశగా చేస్తున్న ప్రయత్నాలకు అనుగుణంగా ఉంటుంది. సమర్పణ సూపర్-30 జెట్ సాంకేతిక చట్రంపై ఆధారపడి ఉంటుంది. ఇది విమానాల అప్‌గ్రేడ్ వెర్షన్. గాలియం నైట్రైడ్ ఆధారిత యాక్టివ్ ఎలక్ట్రానిక్ స్కాన్డ్ అర్రే రాడార్, ఇండియన్ మిషన్ కంప్యూటర్ ఇండక్షన్ సామర్థ్యాలను మెరుగుపరచడమే కాకుండా సూపర్-30 జెట్‌లతో సారూప్యతను నిర్ధారించడం ద్వారా నిర్వహణ, కార్యాచరణ లాజిస్టిక్‌లకు ఉపయోగపడుతుంది. ఈ అనుసంధానం భారత సంతతికి చెందిన ఆయుధాలను దృశ్య పరిధికి మించి గాలి నుండి గాలికి క్షిపణి, గాలి నుండి ఉపరితల క్షిపణి వంటి వాటిని మోసుకెళ్లడానికి అనుమతిస్తుంది. ఇది విదేశీ సరఫరాదారులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. మేక్ ఇన్ ఇండియా చొరవతో సమకాలీకరించడం జరిగింది. భారతదేశం కోరుకుంటే, తన అవసరానికి అనుగుణంగా లో మార్పులు చేసుకోవచ్చని రష్యా చెబుతోంది. సుఖోయ్ యుద్ధ విమానాలను తయారు చేసే కంపెనీలు కూడా దీనిని తయారు చేయగలవు. రష్యా కూడా తన సోర్స్ కోడ్, టెక్నాలజీని ఇవ్వడానికి సిద్ధంగా ఉంది

### ప్రత్యేకత ఏమిటి?

ఈ ఐదవ తరం ఫైటర్ జెట్ ఐదవ తరం స్టెల్త్ ఫైటర్ జెట్ కలిగి ఉండవలసిన అన్ని లక్షణాలతో అమర్చబడి ఉంది. దీనికి స్టీల్త్ డిజైన్ ఉంది. దీని కారణంగా ఆధునిక రాడార్ల ద్వారా దీనిని గుర్తించడం కష్టం. దీని రాకను శత్రువులు సైతం గుర్తించలేవు. ఈ ఫైటర్ జెట్‌లో అమర్చిన క్షిపణులు 400 కి.మీ. పరిధిని కలిగి ఉంటాయి. గురి పెట్టగలదు. ఇది రాఫెల్ కంటే ప్రాణాంతకమైన యుద్ధ విమానం అని రష్యా చెబుతోంది.ఆపరేషన్ సిందూర్ తర్వాత భారతదేశం-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత పెరిగింది. ఈ నేపథ్యంలోనే ఐదవ తరం యుద్ధ విమానాల గురించి చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో, రష్యా మరోసారి ఐదవ తరం ఫైటర్ జెట్ ఎగుమతి వేరియంట్‌ను భారతదేశానికి అందించింది. ఈ ప్రతిపాదన భారతీయ వ్యవస్థల స్థానికీకరణ, ఏకీకరణకు ఎంతగానో ఉపయోగపడనుంది. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారతదేశం-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత పెరిగింది. ఈ నేపథ్యంలోనే ఐదవ తరం యుద్ధ విమానాల గురించి చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో, రష్యా మరోసారి ఐదవ తరం ఫైటర్ జెట్ ఎగుమతి వేరియంట్‌ను భారతదేశానికి అందించింది. ఈ ప్రతిపాదన భారతీయ వ్యవస్థల స్థానికీకరణ, ఏకీకరణకు ఎంతగానో ఉపయోగపడనుంది. భారతదేశ సూపర్-30 జెట్ కోసం ప్రణాళిక చేసిన కీలక సాంకేతికతలను కలిగి ఉంటుంది. వాటిలో ఆధారిత రాడార్, భారతదేశం అభివృద్ధి చేసిన మిషన్ కంప్యూటర్ ఉన్నాయి. ఈ చర్య సూపర్-30 ప్రోగ్రామ్‌తో సారూప్యతను కలిగి ఉంది,. భారత వైమానిక దళం ని దేశీయంగా అభివృద్ధి చేసిన ఎయిర్-టు-ఎయిర్, ఎయిర్-టు-సర్ఫేస్ ఆయుధ వ్యవస్థలతో సన్నద్ధం చేయడానికి వీలు కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది రక్షణ తయారీలో భారతదేశం స్వావలంబన దిశగా చేస్తున్న ప్రయత్నాలకు అనుగుణంగా ఉంటుంది. సమర్పణ సూపర్-30 జెట్ సాంకేతిక చట్రంపై ఆధారపడి ఉంటుంది. ఇది విమానాల అప్‌గ్రేడ్ వెర్షన్. గాలియం నైట్రైడ్ ఆధారిత యాక్టివ్ ఎలక్ట్రానిక్ స్కాన్డ్ అర్రే రాడార్, ఇండియన్ మిషన్ కంప్యూటర్ ఇండక్షన్ సామర్థ్యాలను మెరుగుపరచడమే కాకుండా సూపర్-30 జెట్‌లతో సారూప్యతను నిర్ధారించడం ద్వారా నిర్వహణ, కార్యాచరణ లాజిస్టిక్‌లకు ఉపయోగపడుతుంది. ఈ అనుసంధానం భారత సంతతికి చెందిన ఆయుధాలను దృశ్య పరిధికి మించి గాలి నుండి గాలికి క్షిపణి, గాలి నుండి ఉపరితల క్షిపణి వంటి వాటిని మోసుకెళ్లడానికి అనుమతిస్తుంది. ఇది విదేశీ సరఫరాదారులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. మేక్ ఇన్ ఇండియా చొరవతో సమకాలీకరించడం జరిగింది. భారతదేశం కోరుకుంటే, తన అవసరానికి అనుగుణంగా %ూబ-57జు%లో మార్పులు చేసుకోవచ్చని రష్యా చెబుతోంది. సుఖోయ్ యుద్ధ విమానాలను తయారు చేసే కంపెనీలు కూడా దీనిని తయారు చేయగలవు. రష్యా కూడా తన సోర్స్ కోడ్, టెక్నాలజీని ఇవ్వడానికి సిద్ధంగా ఉంది

### ప్రత్యేకత ఏమిటి?

ఈ ఐదవ తరం ఫైటర్ జెట్ ఐదవ తరం స్టెల్త్ ఫైటర్ జెట్ కలిగి ఉండవలసిన అన్ని లక్షణాలతో అమర్చబడి ఉంది. దీనికి స్టీల్త్ డిజైన్ ఉంది. దీని కారణంగా ఆధునిక రాడార్ల ద్వారా దీనిని గుర్తించడం కష్టం. దీని రాకను శత్రువులు సైతం గుర్తించలేవు. ఈ ఫైటర్ జెట్‌లో అమర్చిన క్షిపణులు 400 కి.మీ. పరిధిని కలిగి ఉంటాయి. గురి పెట్టగలదు. ఇది రాఫెల్ కంటే ప్రాణాంతకమైన యుద్ధ విమానం అని రష్యా చెబుతోంది.

## భారతదేశపు మొట్టమొదటి బుల్లెట్ రైలు ట్రయల్

# రన్ ప్రారంభం.. ట్రాక్‌పై పరుగులు పెట్టేది ఎప్పుడంటే..?

భారతదేశంలో మొట్టమొదటి బుల్లెట్ రైలు ప్రాజెక్టు 2016లో ప్రారంభమైంది. దీని కోసం ముంబై-అహ్మదాబాద్ మధ్య 508 కి.మీ. పొడవైన ట్రాక్ నిర్మిస్తున్నారు. ముంబై-అహ్మదాబాద్ మధ్య దూరాన్ని బుల్లెట్ రైలులో 2 గంటల 7 నిమిషాల్లో చేరుకోవచ్చు. ఈ మార్గంలో 352 కి.మీ గుజరాత్‌లోని తొమ్మిది జిల్లాల గుండా వెళుతుంది. మిగిలిన భాగం మహారాష్ట్రలోని మూడు జిల్లాల గుండా వెళుతుంది. భారతదేశంలో తొలిసారిగా హై-స్పీడ్ బుల్లెట్ రైలు సేవలను ప్రారంభించే దిశగా ఒక కీలక అడుగు పడింది. నేషనల్ హై స్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ ముంబై అహ్మదాబాద్ మధ్య 508 కి.మీ పొడవైన హై-స్పీడ్ రైలు మార్గాన్ని నిర్మిస్తోంది. ఈ మార్గంలో 352 కి.మీ గుజరాత్‌లోని తొమ్మిది జిల్లాల గుండా వెళుతుంది. మిగిలిన భాగం మహారాష్ట్రలోని మూడు జిల్లాల గుండా వెళుతుంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు కింద నడుస్తున్న బుల్లెట్ రైలు పరీక్ష జపాన్‌లో ప్రారంభమైంది. వ్యూహాత్మక భాగస్వామ్యం కింద జపాన్ భారతదేశానికి రెండు షింకన్‌సెన్ రైలు సెట్‌లు %జు5, జు%3 సిరీస్‌లను బహుమతిగా ఇవ్వనుంది. ఇవి 2026 ప్రారంభంలో డెలివరీ చేయనున్నట్లు సంస్థ తెలిపింది. ఈ రైళ్లు గంటకు 320 కిలోమీటర్ల వేగంతో పరిగెత్తనున్నాయి. భారతదేశానికి చేరుకున్న తర్వాత, ఈ రైళ్లు దేశ భౌగోళిక, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పరీక్షలు చేయించుకోవలసి ఉంటుంది. ఈ రైళ్లలో అత్యాధునిక తనిఖీ వ్యవస్థలు అమర్చబడి ఉంటాయి. ఇవి ట్రాక్ స్థితి, ఉష్ణోగ్రత సహనం, దుమ్ము నిరోధకత వంటి సమాచారాన్ని నమోదు చేస్తాయి. ఈ డేటాను భవిష్యత్తులో మేక్ ఇన్ ఇండియా కింద తదుపరి తరం 10 సిరీస్ బుల్లెట్ రైళ్ల తయారీలో ఉపయోగిస్తారు ముంబై-అహ్మదాబాద్ హై-స్పీడ్ రైలు కారిడార్‌లో థానే, విరార్,



బోయిసర్, వాపి, సూరత్, వడోదరతో సహా మొత్తం 12 స్టేషన్లు ఉంటాయి. ఈ కారిడార్ ప్రయాణ సమయాన్ని కేవలం 2 గంటల 7 నిమిషాలకు తగ్గిస్తుంది. ఇది ప్రస్తుతం దాదాపు 7 గంటలు. ఈ ప్రాజెక్టులో జపాన్ రైలు భద్రత, విశ్వసనీయత ప్రమాణాలను అవలంబిస్తున్నారు. 2016లో భారతదేశం-జపాన్ మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం, ఈ ప్రాజెక్టు ఖర్చులో దాదాపు 80% జపాన్ యెన్ రుణం ద్వారా అందిస్తోంది. ఈ ప్రాజెక్ట్ వేగవంతమైన ప్రయాణానికి మాత్రమే పరిమితం కాకుండా, దీని ద్వారా దేశంలో ఉపాధి అవకాశాలు, సాంకేతిక నైపుణ్యాలు, పర్యాటకం, వ్యాపారం కూడా ప్రోత్సహించడం జరుగుతుంది. ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత, భారతదేశంలో వేగవంతమైన, సురక్షితమైన, నమ్మదగిన ప్రజా రవాణా నూతన యుగం ప్రారంభమవుతుందని భావిస్తున్నారు.

# బ్యాంకు లాకర్లకు ఎంత చార్జీ కట్టాలో తెలుసా.. ఆ బ్యాంకులో తక్కువ అద్దె



మానవులకు, బ్యాంకులకు విడదీయలేని సంబంధం ఉంది. మన జీవితంలోని ప్రతి సందర్భంలోనూ వీటితో అవసరం ఏర్పడుతుంది. మనిషి అత్యంత భద్రమైన ప్రదేశాలుగా భావించే వాటిలో బ్యాంకులు ముందు వరసలో ఉంటాయి. అందుకనే బ్యాంకులు అందించే వివిధ ఫిక్స్ డ్ డిపాజిట్ పథకాలకు పూర్వకాలం నుంచి ఇప్పటికీ ప్రజల ఆదరణ కొనసాగుతోంది. వాటిలోనే డబ్బులను పెట్టడానికి ప్రజలు ఇష్టపడతారు. అలాగే బ్యాంకు లాకర్లు లేదా సేఫ్ డిపాజిట్ లాకర్లలో మనం అనేక ముఖ్యమైన, విలువైన వస్తువులు, పత్రాలు దాచుకుంటూ ఉంటాం. ఒకరకంగా చెప్పాలంటే ఇంటి కన్నా బ్యాంకులే సురక్షితమని నమ్ముతాం. ఈ నేపథ్యంలో బ్యాంకు లాకర్లు అంటే ఏమిటి, వాటి వినియోగించుకుంటే చార్జీలు ఉంటాయా, అతి తక్కువ చార్జీ వసూలు చేసే బ్యాంకుల వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం. మనం ఎంత ఖర్చు పెట్టి ఇల్లు కట్టుకున్నా సరే, కొన్ని వస్తువులను బ్యాంకు లాకర్లలో ఉంచడానికి ఇష్టపడతాం. ముఖ్యంగా బంగారు ఆభరణాలు, విలువైన పత్రాలు, పిల్లల వీలునామాలు తదితర వాటిని బ్యాంకు లాకర్లలో దాచుకుంటాం. అవి ఇంటిలో ఉంటే దొంగలు పడి దోచుకుంటారనే భయం ఉంటుంది. దీంతో బ్యాంకు లాకర్లు సురక్షితమైన ప్రదేశం అని చెప్పవచ్చు. లాకర్లను వివిధ బ్యాంకులు అద్దెకు ఇస్తాయి. వీటిలో మనం విలువైన వస్తువులు దాచుకోవచ్చు. వీటి తాళాలను బ్యాంకు, మనమే తీయగలం. మన దేశంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు రంగాల బ్యాంకుల్లోనూ లాకర్ల సదుపాయం ఉంది. లాకర్ పరిమాణంతో పాటు బ్యాంకు ఉన్నప్రదేశం బట్టి వాటి అద్దె ఆధారపడి ఉంటుంది. గ్రామం, నగరం, మెట్రో సిటీ తదితర వాటి ఆధారంగా చార్జీలు వసూలు చేస్తారు. పట్టణాలతో పోల్చితే గ్రామీణ బ్యాంకు శాఖల్లో తక్కువ అద్దె ఉంటుంది. లాకర్లపై వివిధ బ్యాంకులు వసూలు చేస్తున్న వార్షిక అద్దె వివరాలు ఇలా ఉన్నాయి. వీటికి జీఎస్ టీ అదనంగా చెల్లించాలి.

### స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ)

ఎస్బీఐలో చిన్న లాకర్ కు అర్బన్ ఏరియాలో రూ.1500, గ్రామీణ ప్రాంతంలో రూ.వెయ్యి, మీడియం లాకర్ కు అర్బన్ ఏరియాలో రూ.3 వేలు, గ్రామీణ ప్రాంతంలో రూ.2 వేలు, పెద్ద లాకర్ కు అర్బన్ లో రూ.6 వేలు, గ్రామాల్లో రూ.5 వేలు, అతి పెద్ద లాకర్ కు అర్బన్ లో రూ.9 వేలు, గ్రామాల్లో రూ. 7 వేలు చెల్లించాలి.

### హెచ్ డీఎఫ్ సీ బ్యాంకు

హెచ్ డీఎఫ్ సీ బ్యాంకులో ఆరు రకాల సైజుల్లో లాకర్లు అందుబాటులో ఉన్నాయి. అతి చిన్న లాకర్ కు రూ.1100 (అర్బన్), రూ.550 (గ్రామం), చిన్న లాకర్ కు రూ.1650 (అర్బన్), రూ.850 (గ్రామం), మీడియం లాకర్ కు రూ.3 వేలు (అర్బన్), రూ.1250 (గ్రామం), ఎక్స్ ట్రా మీడియం లాకర్ కు రూ.3300 (అర్బన్), రూ.1500 (గ్రామం), పెద్ద లాకర్ కు రూ.7 వేలు (అర్బన్), రూ.3300 (గ్రామం), అతి పెద్ద లాకర్ కు రూ.15 వేలు (అర్బన్), రూ.9 వేలు(గ్రామం) చొప్పున చార్జీలు వసూలు చేస్తారు.

**భారత్‌కు అందించిన రష్యా.. ఇక శత్రువులకు చుక్కలే!**

గుడ్ న్యూస్.. తగ్గిన ఎల్‌పీజీ గ్యాస్ ధర.. ఏ నగరాల్లో ఎంత ఉందంటే.

బంగారం కొనాలనుకుంటున్నారా..? తెలుగు రాష్ట్రాల్లో తులం ఎంత ఉందంటే

### ఐసీఐసీఐ బ్యాంకు

నాలుగు రకాల సైజుల్లో ఈ బ్యాంకు లాకర్లు అందుబాటులో ఉన్నాయి. అర్బన్, గ్రామాల వారీగా వాటి చార్జీలు వసూలు చేస్తారు. చిన్నలాకర్ కు రూ.3 వేలు, రూ.1200, మీడియం లాకర్ కు రూ.6 వేలు, రూ.2500, పెద్ద లాకర్ కు రూ.పదివేలు, రూ.4 వేలు, అతిపెద్ద లాకర్ కు రూ.16 వేలు, రూ.10 వేలు చొప్పున ఏడాదికి వసూలు చేస్తారు.

### యాక్సిస్ బ్యాంకు


యాక్సిస్ బ్యాంకులో చిన్న లాకర్ రూ.3105, రూ.1500, మీడియం లాకర్ రూ.6900, రూ.2200, పెద్ద లాకర్ రూ.11,800, రూ.5 వేలు, అతి పెద్ద లాకర్ రూ.14,256, రూ.10 వేల అద్దె ఉంటుంది.

### పంజాబ్ నేషనల్ బ్యాంకు

పంజాబ్ నేషనల్ బ్యాంకు (పీఎన్ బీ)లో చిన్న లాకర్ కు రూ.1250 (సెమీ, అర్బన్), రూ.2 వేలు (అర్బన్, మెట్రో), మీడియం లాకర్లకు రూ.2500, రూ.3500, పెద్ద లాకర్ కు రూ.3 వేలు, రూ.5500, చాలా పెద్ద లాకర్ కు రూ.6 వేలు, రూ.8 వేలు, అతి పెద్ద లాకర్ కు రూ. పదివేలు చొప్పులు చార్జీలు వసూలు చేస్తారు.

## ఇది సామాన్యుల పెన్షన్ పథకం

# ప్రతి నెలా రూ.5 వేలు మీవే..!




ప్రతి ఒక్కరూ తమ విశ్రాంత జీవితం ప్రశాంతంగా, హాయిగా గడవాలని కోరుకుంటారు. ముఖ్యంగా ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఉండాలని ఆశిస్తారు. దాని కోసం ఉద్యోగం చేస్తుండగానే వివిధ రిటైర్మెంట్ పథకాల్లో పెట్టుబడులు పెడతారు. వాటి నుంచి వచ్చే సొమ్ముతో వారికి రిటైర్మెంట్ తర్వాత ఆర్థిక భరోసా లభిస్తుంది. ఈ విధంగా ఉద్యోగులు, వ్యాపారులు జాగ్రత్తలు తీసుకుంటారు. కానీ అసంఘటిత రంగ కార్మికులకు ఇవేమీ తెలియదు. వారికి రోజు వారీ వచ్చే కూలి తక్కువ కావడంతో జీవనానికే ఆ డబ్బులు సరిపోతాయి. ఈ నేపథ్యంలో ఇలాంటి వారందరికీ అటల్ పెన్షన్ యోజన (ఏపీవై) అండగా నిలబడుతోంది. ఆ పథకంలో ప్రతి నెలా రూ.5 వేలు పింఛన్ రావాలంటే ఏమి చేయాలో తెలుసుకుందాం. వీధి వ్యాపారులు, భవన నిర్మాణ కార్మికులు, దినసరి కూలీలు, వ్యవసాయ కార్మికులు, బీడీ కార్మికులు, నేత కార్మికులు, మత్స్యకారులు, రిక్షా తొక్కేవారు.. వీరందరూ అసంఘటిత రంగ కార్మికుల కిందకు వస్తారు. వీరందరికి అటల్ పెన్షన్ యోజన పథకం వర్తిస్తుంది. దీనిలో చేరిన వారు చెల్లించే చందా, వారి వయసు ఆధారంగా నెలకు రూ.వెయ్యి నుంచి రూ.ఐదు వేల వరకూ పింఛన్ పొందవచ్చు. వయసు పెరిగిన తర్వాత శాశ్వత ఆదాయం లేనివారి కోసం ప్రత్యేకంగా దీన్ని రూపొందించారు. అయితే ఉద్యోగుల భవిష్య నిధి (ఈపీఎఫ్), ఈఎస్ఐసీ, జాతీయ పెన్షన్ పథకం (ఎన్ పీఎస్) పరిధిలో ఉన్నవారు అర్హులు కాదు. ఆదాయపు పన్ను చెల్లించే వారికి సైతం అవకాశం లేదు . ఇతర ప్రభుత్వ పింఛన్ పథకాల నుంచి ప్రయోజనాలు పొందకూడదు. ఈ పథకంలో చేరిన వారికి 60 ఏళ్లు పూర్తయిన తర్వాత ప్రతి నెలా పింఛన్ వస్తుంది. ఆ మొత్తం మీ వయసు, మీరు కట్టే చందా బట్టి లెక్కిస్తారు. అయితే నెలకు రూ.2 వేలు పింఛన్ పొందే కేటగిరిలో ఉన్నవారు దాన్ని రూ.ఐదు వేలు పెంచుకునేందుకు అవకాశం ఉంది. దాని కోసం ఏపీవై ఖాతాను తెరిచిన బ్యాంకు శాఖ, ఆర్థిక సంస్థను సంప్రదించాలి. పింఛన్ పెంపునకు దరఖాస్తు పూర్తి చేయాలి. మీ వయసు, మీరు ఎంచుకున్న పింఛన్ ప్రకారం ప్రతినెలా ఎంత చందా కట్టాలో చెబుతారు. ఆ మొత్తం ప్రతి నెలా ఆటోమేటిక్ గా మీ బ్యాంకు ఖాతా నుంచి చెల్లించే ఎంపిక కూడా ఉంటుంది. దేశ వ్యాప్తంగా ఇప్పటి వరకూ 7.65 కోట్ల మందికి పైగా ప్రజలు అటర్ పెన్షన్ యోజన లో చేరారు. వీరి ద్వారా మొత్తం డిపాజిట్లు రూ.45,974.67 కోట్లకు పెరిగాయి. వీటిలో మహిళల భాగస్వామ్యం సుమారు 48 శాతం ఉండడం అభినందనీయం. దీని ద్వారా వారందరికీ ముసలితనంలో ఆర్థిక భరోసా లభిస్తుంది. అటల్ పెన్షన్ యోజనను 2015 మే నెలలో ప్రారంభించారు. దీన్ని పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్ మెంట్ అథారిటీ (పీఎఫ్ఆర్ డీఏ) కింద నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్ పీఎస్) ద్వారా నిర్వహిస్తారు. ఈ పథకానికి 18 ఏళ్ల నుంచి 40 ఏళ్ల వయసున్న వారు అర్హులు. కనీసం 20 ఏళ్లు చందా చెల్లించాలి.

## ఇలా చేస్తే నెలకు రూ.లక్ష పింఛన్ ఖాయం


## ఆ పథకాల మధ్య తేడాలివే..!




ఉద్యోగ విరమణ తర్వాత ప్రతి ఒక్కరి జీవితంలో అనేక మార్పులు వస్తాయి. ప్రతి నెలా రంఛన్ గా వచ్చే జీతం ఆగిపోతుంది. వయసు పెరగడంతో అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. కేవలం పింఛన్ పైనే ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అయితే పెరుగుతున్న ఖర్చులు, జీవన వ్యయం నేపథ్యంలో నెలకు రూ.ఒక లక్ష రూపాయల పింఛన్ తప్పనిసరిగా అవసరమవుతుంది. పస్తుతం మార్కెట్ లింక్డ్ నేషనల్ పెన్షన్ స్కీమ్ (ఎన్ పీఎస్), యూనిఫైడ్ ఫెన్షన్ స్కీమ్ (యూపీఎస్) అనే రిటైర్మెంట్ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోంది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు నెలకు రూ.లక్ష పింఛన్ పొందటానికి వీటిలో ఎంత పెట్టుబడి పెట్టాలో తెలుసుకుందాం. నేషనల్ ఫెన్షన్ స్కీమ్ (ఎన్ పీఎస్)ను 2004లో ప్రవేశపెట్టారు. ఇది మార్కెట్ లింక్డ్ స్కీమ్. ఈక్విటీ, డెట్ ఫండ్ పనితీరుపై ఆధారపడి మీకు పెన్షన్ రాబడి వస్తుంది. ఉద్యోగి ప్రాథమిక వేతనం, డియర్ నెస్ అలవెన్స్ (డీఏ)లో పది శాతం చందాగా చెల్లించాలి. అలాగే ప్రభుత్వం 14 శాతాన్ని జమ చేస్తుంది. దీనిలో పెన్షన్ మొత్తానికి హామీ ఉండదు. పదవీ విరమణ సమయంలో 60 శాతం ఉపసంహరించుకోవచ్చు. మిగిలిన 40 శాతాన్ని నెలవారీ చెల్లింపుల కోసం యాన్యుటీలో పెట్టుబడి పెట్టాలి. యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ (యూపీఎస్) లో స్థిరమైన పెన్షన్ పొందవచ్చు. ఇది చివరి ఏడాది సేవలో సగటు ప్రాథమిక జీతంలో 50 శాతంగా లెక్కిస్తారు. ప్రభుత్వం ఉద్యోగి ప్రాథమిక జీతం, డీఏలో 18.5 శాతం వాటాను అందిస్తుంది. యూపీఎస్ పెన్షన్ దారుల చివరి సంవత్సర జీతం రూ.2 లక్షలు అయితే, రిటైర్మెంట్ తర్వాత వారికి నెలకు రూ.లక్ష రూపాయల పెన్షన్ లభిస్తుంది. ద్రవ్యోల్బణంతో పాటు ప్రతి ఏటా ఇది పెరుగుతూ ఉంటుంది. ఎన్ పీఎస్ చందాదారులు రిటైర్మెంట్ అనంతరం నెలకు రూ.లక్ష పొందాలంటే వారు 35 ఏళ్ల పాటు నెలకు రూ.16,800 పెట్టుబడి పెట్టాలి. ఈ పథకం నుంచి వార్షిక రాబడి 9 శాతంగా అంచనా వేస్తారు. ఈ లెక్క ప్రకారం సుమారు రూ.5 కోట్ల మూలధనం పోగవుతుంది. దానిలో రూ.2 కోట్లు (40 శాతం) పెన్షన్ ను ఉత్పత్తి చేయడానికి అవసరమైన యాన్యుటీలో పెట్టుబడి పెడతారు. సంప్రదాయ పొదుపుదారులకు యూపీఎస్ చాలా బాగా సరిపోతుంది. ప్రభుత్వ మద్దతు ఉండడం, ప్రభుత్వ బాండ్లలో ఎక్కువగా పెట్టుబడి పెట్టడం వల్ల ఎలాంటి ఇబ్బంది కలగదు. మార్కెట్ రాబడి కంటే స్థిరమైన ఆదాయం కోరుకునే వారికి బాగా నప్పుతుంది. ద్రవ్యోల్బణానికి అనుగుణంగా పెరుగుతూ ఉండడం దీని అదనపు ప్రత్యేకత. ఎన్ పీఎస్ చందాలను ఈక్విటీ, ప్రభుత్వ బాండ్లు, ఇతర సాధనాలలో పెట్టుబడి పెడతారు. అధిక రాబడి కోసం రిస్క్ చేయడానికి ఇష్టపడే వారికి సరిపోతుంది. అయితే ఆదాయపు పన్ను ఆదా చేసుకునే అవకాశం ఉండడం ఎన్ పీఎస్ ప్రత్యేకత. ఒక రకంగా చెప్పాలంటే యూపీఎస్ తో స్థిరత్వం, నిర్ణీత మొత్తం అందుతుంది. ఎన్ పీఎస్ తో మెరుగైన రాబడి సంపాదించవచ్చు.

## వాట్సాప్ స్టేటస్ లవర్స్‌కు గుడ్ న్యూస్..

## ఆకర్షిస్తున్న నయా ఫీచర్స్



ఇటీవల కాలంలో స్మార్ట్ ఫోన్స్ వినియోగం భారీగా పెరిగింది. ఈ స్మార్ట్ ఫోన్స్‌లో కచ్చితంగా వాట్సాప్ యాప్ అందరికీ సుపరిచతమే. ముఖ్యంగా యువత ఈ వాట్సాప్‌లో ఉండే స్టేటస్ ఫీచర్ ద్వారా తమ సాధకబాధలను అందరితో పంచుకుంటున్నారు. రోజూ ఉదయాన్నే లేవగానే వాట్సాప్ స్టేటస్ పెట్టనిదే చాలా మందికి రోజు మొదలుకాదు. ఇలాంటి వాట్సాప్ గుడ్‌న్యూస్ చెప్పింది. మెటా యాజమాన్యంలోని ప్రముఖ ఇన్‌స్టంట్ మెసేజింగ్ యాప్ వాట్సాప్ తన స్టేటస్ లవర్స్‌కు గుడ్ న్యూస్ చెప్పింది. ముఖ్యంగా యూజర్లు ఇకపై తమ స్టేటస్‌ను అధునాతన ఫీచర్స్‌తో అప్‌డేట్ చేయవచ్చు. వాట్సాప్ లేఅవుట్‌లు, సంగీతం, ఫోటో స్టిక్కర్లు వంటివి యాడ్ చేయడానికి 'యాడ్ యువర్స్' ప్రాంప్ట్‌లు వంటి ఫీచర్స్‌ను పరిచయం చేస్తోంది. ఉపయోగించడానికి సులభమైన ఎడిటింగ్ సాధనాలతో ఆరు ఫోటోలను కోల్లెజ్‌గా మార్చడానికి ఈ లేఅవుట్‌లు వినియోగదారులకు సహాయపడతాయి. ముఖ్యంగా ఫొటోలను ఒకే ఫ్రేమ్‌లో ఎలా ప్రదర్శించాలనుకుంటున్నారో సరిగ్గా అమర్చాలి. ముఖ్యంగా ఆ రోజుకు సంబంధించిన ఈవెంట్‌లో హైలైట్ రీల్‌ను పంచుకోవడానికి ఈ ఫీచర్ అనువుగా ఉంటుంది. అలాగే మ్యూజిక్ పోస్ట్‌లు పూర్తిగా పాట చుట్టూ తిరిగే స్టేటస్‌ను సృష్టించడానికి మిమ్మల్ని అనుమతిస్తాయి. అది ఒకరి మూడ్‌ని పెంచే ట్యూన్ అయినా లేదా ప్రత్యేక రోజు కోసం టోన్‌ను సెట్ చేసే ట్యూన్ అయినా వినియోగదారులు సంగీతాన్ని ఎంచుకోవచ్చు. అలాగే స్టేటస్ అప్‌డేట్‌ను మెరుగుపరచడానికి మ్యూజిక్ స్టిక్కర్‌ను ఉపయోగించవచ్చు. అలాగే ఫోటో స్టిక్కర్ల విషయానికి వస్తే వినియోగదారులు ఇప్పుడు ఏదైనా ఫోటోను స్టిక్కర్‌గా మార్చవచ్చు. అలాగే దానిని వారి స్టేటస్‌కు ఈ ఫొటో స్టిక్కర్‌ను జోడించవచ్చు. ముఖ్యంగా వారి స్టేటసన్ అప్‌డేట్‌ను ప్రత్యేకంగా చేయడానికి వారు ఇష్టపడే విధంగా స్టిక్కర్‌ను మార్చవచ్చు. మరోవైపు ' యాడ్ యువర్స్' అనే ఫీచర్ ద్వారా సంభాషణను ప్రారంభించడంలో మీకు సహాయపడతాయి. మీ ప్రాంప్ట్‌పై వారి అభిప్రాయాలను పంచుకోవడానికి స్నేహితులను ఆహ్వానించడానికి ఫోటోపై కొత్త యాడ్ యువర్స్ స్టిక్కర్‌ను ఉపయోగించవచ్చు. ఈ ఫీచర్లు త్వరలో అందుబాటులోకి వస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఈ కొత్త ఫీచర్లతో వాట్సాప్ స్టేటస్ వినియోగదారులకు మరింత ఆకర్షణీయంగా వారి స్టేటస్‌లను సెట్ చేసుకోవడానికి అవకాశం ఇస్తుంది. 2024 నాటికి భారతదేశం వాట్సాప్‌లో నెలవారీగా 596 మిలియన్లకు పైగా యాక్టివ్ యూజర్లను కలిగి ఉంది. వాట్సాప్ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్‌కు అతిపెద్ద మార్కెట్‌లలో ఒకటిగా నిలిచింది. ఈ యాప్ ప్రజాదరణ ఎక్కువగా దాని యూజర్ ఫ్రెండ్లీ ఇంటర్‌ఫేస్, మల్టీ భారతీయ లాంగ్వేజెస్‌కు మద్దతు ఇస్తుంది.

